



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 32 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : ఎన్.టి.ఆర్ జిల్లా శనివారం 14 ఫిబ్రవరి 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 32 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NTR DIST, SAT 14 FEBRUARY 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

## 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును

# జాతికి అంకితం చేస్తాం

- నల్లమలసాగర్‌పై తెలంగాణ అభ్యంతరం చెప్పడం తగదు: సీఎం చంద్రబాబు
- నల్లమలసాగర్ ప్రాజెక్టుపై తెలంగాణ అభ్యంతరం సరికాదన్న సీఎం చంద్రబాబు
- ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల హామీని నిలబెట్టుకుంటామని స్పష్టం
- ఆరోగ్య సేవల మెరుగుకు సంజీవని.. ఫిబ్రవరి 16న రాష్ట్రానికి బిల్ గేట్స్
- విశాఖకు గూగుల్, టీసీఎస్.. రామాయపట్నం వద్ద బీపీసీఎల్ భారీ రిఫైనరీ



పెన్ పవర్ డెస్క్:పోలవరం-నల్లమలసాగర్ అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడం సమర్థనీయం కాదని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ఏటా 3,500 టీఎంసీల గోదావరి వరద నీరు సముద్రంలోకి వృథాగా పోతోందని, అందులోంచి 200 టీఎంసీల నీటిని నల్లమలసాగర్‌కు తరలించాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు. తెలుగు రాష్ట్రాలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, ఈ ప్రాజెక్టుకు అడ్డుపడటం సరైన పద్ధతి కాదని హితవు పలికారు.

2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని చంద్రబాబు ప్రకటించారు. మూడేళ్లలో ఉత్తరాంధ్రలోని అన్ని ప్రాజెక్టులను పూర్తిచేస్తామని, పోలవరాన్ని వంశధారతో అనుసంధానిస్తామని హామీ ఇచ్చారు. గడిచిన 20 నెలల్లో తమ సంకీర్ణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో గణనీయమైన ప్రగతి సాధించిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకుందని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఎదురైన ఇబ్బందులను అధిగమించిన తీరును, అభివృద్ధిని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలను సభలో ప్రస్తావించారు.

రాష్ట్ర పునర్నిర్మాణం కోసం టీడీపీ, బీజేపీ, జనసేన కలిసికట్టుగా పనిచేస్తున్నాయని సీఎం తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జరిగిన విధ్వంసంపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. పెట్టుబడుల ఆకర్షణలో ఏపీ ముందుందని, గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ సంస్థలు విశాఖకు వస్తున్నాయని చెప్పారు. అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్, రామాయపట్నం వద్ద రూ.70,000 కోట్లతో బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని కచ్చితంగా నెరవేరుస్తామని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ప్రజారోగ్య సేవలను మెరుగుపరిచేందుకు 'సంజీవని' ప్రాజెక్టును తీసుకొస్తున్నామని, ఇందులో భాగంగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తామని తెలిపారు. ఈ నెల 16న బిల్ గేట్స్ రాష్ట్ర పర్యటనకు రానున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు.



రణవీర్ సింగ్ ను చంపేస్తామంటూ

## బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

- డైరెక్టర్ రోహిత్ శెట్టికి కూడా వార్నింగ్
- వారి వద్ద పనిచేస్తున్న వారిని హత్య చేస్తామని హెచ్చరిక
- వాట్సాప్ లో ఆడియో మెసేజ్ పంపిన దుండగుడు

మిగతా2లో



ఒక్క ఓటుతో వరించిన

## విజయం

- కల్వకుర్తి మున్సిపాలిటీ పదో వార్డు ఫలితాలు
- కాంగ్రెస్ అభ్యర్థికి 259, బీఆర్ఎస్ అభ్యర్థికి 258 ఓట్లు
- పరకాలలోనూ ఒక్క ఓటుతో గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థి

మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర ఫలితాలు వెలువడుతున్నాయి. ఒక్క ఓటు అభ్యర్థుల తలరాతను మార్చేసింది. రెండు చోట్ల ఒక్క ఓటుతో

మిగతా2లో



## ఇప్పుడైనా చెప్పండి... అవి చిన్న మాటలా?

- మండలిలో నిప్పులు చెరిగిన నారా లోకేశ్
- ముఖ్యమంత్రి తల్లిపై అంబటి వ్యాఖ్యలు చిన్న మాటలా అని ప్రశ్నించిన లోకేశ్
- శాసనమండలిలో వైసీపీ ఆరోపణలను తీవ్రంగా తిప్పికొట్టిన మంత్రి
- మహిళలను కించపరిస్తే ఎవరినీ వదిలిపెట్టేది లేదని స్పష్టం
- భారతీరెడ్డి విషయంలో తమ చిత్తశుద్ధిని గుర్తుచేసిన లోకేశ్
- అంబటి వ్యాఖ్యలు తప్పో ఒప్పో తేల్చాలంటూ వైసీపీకి సవాల్

పెన్ పవర్ డెస్క్:"ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడితే అవి రెండు చిన్న మాటలు ఎలా అవుతాయి?" అంటూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి తల్లిని కించపరిచేలా

మిగతా2లో

## జగన్ ఒక 'మర్చంట్ ఆఫ్ డెత్'... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు



- వైసీపీ అధినేత జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటూ అభివర్ణించిన సోమిరెడ్డి
- జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలంటే ఇష్టమని తీవ్ర ఆరోపణ
- ర్యాలీల్లో చనిపోయిన కార్యకర్తలను కూడా పరామర్శించరని విమర్శ
- తల్లిదండ్రులను దూషించే వారిని శిక్షించేలా ప్రత్యేక చట్టం తేవాలని డిమాండ్




## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

- వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాలపై హైడ్రా అవగాహన కార్యక్రమాలు
- కేవలం 30 సెకన్లలో మంటలు వ్యాపించే ప్రమాదం ఉందని రంగనాథ్ వెల్లడి
- నిబంధనలు పాటించకపోవడమే ప్రమాదాలకు ప్రధాన కారణం అని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అగ్ని ప్రమాదాల పట్ల నగర ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. నిప్పుతో ఊహించని ప్రమాదం పొంచి ఉంటుందని, ప్రతిఒక్కరూ అగ్నిమాపక నిబంధనలను తప్పనిసరిగా

మిగతా2లో

## అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?

- శాసనమండలిలో అంబటి అంశంపై మాట్లాడిన బొత్స
- అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని వ్యాఖ్య
- అంబటిని వేధించిన వారంతా మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి అంబటి రాంబాబు అరెస్ట్ వ్యవహారం వేడి పుట్టిస్తోంది. ఈ అంశంపై శాసనమండలిలో వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై


మిగతా2లో



## నీట్ ఆధారంగా నర్సింగ్ ప్రవేశాలు

### ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం

- బీఎస్ఈ నర్సింగ్ ప్రవేశాలపై కీలక నిర్ణయం
- నీట్-యూజీ పరీక్ష ఆధారంగా ప్రవేశాలు
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం చంద్రబాబు



పెన్ పవర్ డెస్క్:విద్యా రంగానికి సంబంధించి ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలను నీట్-యూజీ పరీక్ష ఆధారంగా నిర్వహించాని నిర్ణయించింది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆమోదముద్ర వేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నీట్ పరీక్షను విద్యార్థులు రాయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఉన్నతాధికారులతో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. నర్సింగ్ ప్రవేశాలకు ఉత్తమ విధానంపై చర్చించారు. అనంతరం నీట్ పై కీలక నిర్ణయం తీసుకున్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోణి కొట్టిన జనసేన

- మున్సిపల్ ఎన్నికల్లో 200కు పైగా స్థానాల్లో జనసేన పోటీ
- సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జయకేతనం
- స్థానిక నాయకత్వం, కార్యకర్తల కృషితో జనసేన గెలుపు





మిగతా2లో

## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు...

- అమెరికా, ఇరాన్ మధ్య అణు చర్చలు
- యూఎస్ఎస్ జెరాల్డ్ ఫోర్డ్ నౌకను మధ్యప్రాచ్యానికి తరలింపు
- ఇప్పటికే అక్కడ ఉన్న అబ్రహం లింకన్ నౌకకు తోడుగా ఇది రెండో విమానవాహక నౌక
- అణు చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదని ఇటీవలే ట్రంప్ హెచ్చరిక
- ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్న వేళ ఈ పరిణామం
- అమెరికా చర్యతో పశ్చిమాసియాలో కొత్తగా ఆందోళనలు

మిగతా2లో



## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం




- రూ.10 కోట్లతో నిర్మించిన శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్
- పాలకమండళ్లు బాధ్యతగా ఉంటే ఆలయాల్లో అపచారాలు జరగవని వ్యాఖ్య
- గత ప్రభుత్వ హయాంలో తిరుమలలో అనేక తప్పులు జరిగాయని విమర్శ
- ఆలయాల అభివృద్ధి, ధర్మ పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని వెల్లడి
- రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాలకు రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటన

మిగతా2లో

## ఎడిటర్ వ్యూ

# పవన్ సర్.. ఇటో లుక్కేయండి ప్లీజ్!

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటో లుక్కేయాలంటూ.. దేవదాయ శాఖ అధికారులు కోరుతున్నారు. ప్రస్తుత ఉపముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్.. అటవీ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. అటవీ శాఖ అధికారులకు.. దేవదాయశాఖ అధికారులకు మధ్య ఓ వివాదం తలెత్తింది. ఈ సమస్యను పరిష్కరించకపోతే.. ప్రభుత్వానికి ఇబ్బందికర పరిస్థితులు తప్పవని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే పవన్ కల్యాణ్ జోక్యం చేసుకుని సదరు సమస్యను పరిష్కరించాలని దేవదాయ శాఖ అధికారులు కోరుతున్నారు.

**విషయం ఏంటంటే..**

ప్రస్తుతం నంద్యాల జిల్లాలోని శ్రీశైలంలో .. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మరో రెండు రోజుల్లోనే మహాశివరాత్రి వేడుకలు కూడా జరగనున్నాయి. శ్రీశైలం దేవస్థానానికి చేరుకునేం దుకు భక్తులకు అనేక మార్గాలు ఉన్నాయి. అయితే.. ఆదినుంచి వస్తున్న ఆచారంలో భాగంగా ఇప్పటికీ కొన్ని వేల మంది భక్తులు.. నడక మార్గంలో శ్రీశైలానికి చేరుకుంటున్నారు. ఇలా నడక మార్గంలో వచ్చేవారు.. నల్లమల అడవిలో 46 కిలో మీటర్ల మేరకు నడవాలి.

ఈ నేపథ్యంలో అటవీ మార్గంలో నడిచే భక్తులకు ఆ శాఖ అధికారులే భద్రత కల్పించాలి. అలాగే.. భక్తుల కు అవసరమైన భోజనం, నీరు. టీ వంటివాటిని కూడా ఏర్పాటు చేయాలి. ఈ ఏడాది మాత్రం అటవీ శాఖ అధికారులు రివర్స్ అయ్యారని దేవదాయ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం.. ఆయా ఏర్పాట్లు చేసేందుకు అటవీ శాఖకు నంద్యాల జిల్లా అధికారులు 5-6 లక్షలవరకు చెల్లిస్తున్నారు. కానీ, ఈఏడాది మాత్రం 60 లక్షల రూపాయలు చెల్లించాలని అటవీ అధికారులు పట్టుబట్టారు. దీంతో ఇరు శాఖల మధ్య వివాదం ముదిరింది. మరోవైపు రెండు రోజుల్లోనే మహా శివరాత్రి వేడుక రానుంది. దీంతో అటవీ మార్గంలో వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతోంది. అటవీ శాఖ అధికారుల సహకారం లేకపోవడంతో భక్తులకు సరైన భద్రత, రక్షణ కల్పించలేక పోతున్నామని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ జోక్యం చేసుకుని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. లేకపోతే.. భక్తులకు ఏదైనా జరిగితే.. అది సర్కారు మొత్తానికీ చెడ్డ పేరు తెస్తుందని హెచ్చరిస్తున్నారు.

# ఇప్పుడైనా చెప్పండి... అవి చిన్న మాటలా?

- మొదటి పేజీ తరువాయి

వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబును అరెస్ట్ చేయడాన్ని సమర్థించారు. వైసీపీ అధినేత జగన్ ఈ అంశాన్ని చిన్నదిగా చూపే ప్రయత్నం చేస్తున్నారంటూ నిప్పులు చెరిగారు. శుక్రవారం నాడు శాసనమండలిలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని వైసీపీ నేతలు బొత్స సత్యనారాయణ, బొమ్మ ఇజ్రాయేల్ చేసిన ఆరోపణలను లోకేశ్ గట్టిగా తిప్పికొట్టారు. అధికార, ప్రతిపక్ష సభ్యులెవరైనా మహిళలను కించపరిచేలా మాట్లాడకూడదని, అలాంటి వారిని ఎవరూ ప్రోత్సహించవద్దని ఆయన సభకు విజ్ఞప్తి చేశారు. "ఇప్పుడైనా చెప్పండి, అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు తప్పా ఒప్పా? మీరు దాన్ని సమర్థిస్తున్నారా?" అని వైసీపీ సభ్యులను సూటిగా ప్రశ్నించారు. జగన్ రెడ్డి తల్లి అయినా, ఎవరి తల్లైనా, అక్కాచెల్లెళ్లయినా వారిని కించపరిస్తే ప్రజాప్రభుత్వం సహించబోదని ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేశారని లోకేశ్ గుర్తుచేశారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "మాజీ మంత్రి అంబటి రాంబాబు గౌరవ ముఖ్యమంత్రి గారి తల్లిని అవమానించారు. ఇది వాస్తవమా కాదా? ముఖ్యమంత్రి తల్లిని అంత దారుణంగా మాట్లాడితే ప్రభుత్వం చూస్తూ ఊరుకుంటుందా? అలాంటి వాళ్లను వదిలిపెడతామా? సభ లోపలైనా, బయటైనా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది" అని స్పష్టం చేశారు. మహిళల గౌరవానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పునరుద్ఘాటించారు.

మాజీ ముఖ్యమంత్రి జగన్ ఈ అంశాన్ని తేలికపరిచే ప్రయత్నం చేస్తున్నారని లోకేశ్ మండిపడ్డారు. "అంబటి రాంబాబు కేవలం రెండు చిన్న మాటలు అన్నారని జగన్ రెడ్డి ప్రెస్ మీట్‌లో చెప్పడం సిగ్గుచేటు. ఒక తల్లిని అవమానిస్తూ మాట్లాడిన మాటలు చిన్నవి ఎలా అవుతాయి? సొంత తల్లిని, చెల్లిని గౌరవించే అలవాటు మీకు లేకపోవచ్చు, కానీ మాకు ఆ సంస్కారం ఉంది, బాధ్యత ఉంది. మహిళల జోలికి వెళితే వదిలిపెట్టే ప్రసక్తే లేదు" అని లోకేశ్ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఎలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, కేవలం మహిళల గౌరవాన్ని కాపాడేందుకే

కఠినంగా వ్యవహరిస్తోందని వివరించారు.

తమ ప్రభుత్వ చిత్తశుద్ధిని వివరిస్తూ, "మా సొంత పార్టీ కార్యకర్త ఒకరు వైఎస్ భారతీరెడ్డి గారి గురించి సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే, తక్షణమే చర్యలు తీసుకుని జైలుకు పంపించాం. అదీ మహిళల పట్ల మాకున్న గౌరవం, మా చిత్తశుద్ధి. కానీ మీరు ఐదేళ్లలో ఏం చేశారు? మా పార్టీ కార్యాలయంపై దాడి చేసినప్పుడు, ఇదే సభలో మా తల్లిని అవమానించినప్పుడు మీరు ఏం చర్యలు తీసుకున్నారు?" అని లోకేశ్ వైసీపీ నేతలను నిలదీశారు.

## జగన్ ఒక 'మర్చంట్ ఆఫ్ డెత్'... సోమిరెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి.. వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' (మృత్యు వ్యాపారి) అని అభివర్ణించారు. జగన్‌కు విధ్వంసం, శవ రాజకీయాలు అంటే ఎంతో ఇష్టమని సోమిరెడ్డి విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ.. "డిక్కీలో శవాన్ని వేసుకుని వచ్చిన తన ఎమ్మెల్సీ భుజాన్ని తట్టే నైజం జగన్‌ది. తన ర్యాలీలోనే కార్యకర్తలు చనిపోతే కనీసం పరామర్శకు వెళ్లరు. కానీ, బూతులు తిట్టిన వారిని మాత్రం పరామర్శిస్తారు. ర్యాలీలు చేపట్టి ఒకరిద్దరు చనిపోయేలా చేస్తారు. అందుకే జగన్‌ను 'మర్చంట్ ఆఫ్ డెత్' అంటాను" అని తీవ్రంగా విమర్శించారు. కేవలం శవ రాజకీయాలు చేసేందుకే జగన్ తన పార్టీని స్థాపించారని ఆయన ఆరోపించారు. రాజకీయ ప్రత్యర్థుల తల్లిదండ్రులను దూషించిన వారిని జగన్ కనీసం కట్టడి చేయరని సోమిరెడ్డి మండిపడ్డారు. రాజకీయాల్లో ఇలాంటి సంస్కృతి మంచిది కాదన్నారు. నేతల తల్లిదండ్రులను దూషించే వారిని కఠినంగా శిక్షించేందుకు వీలుగా రాష్ట్రంలో ఒక ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఇరాన్ దిశగా కదులుతున్న అమెరికా సేనలు...

అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్న వేళ, ట్రంప్ ప్రభుత్వం తమ సైనిక శక్తిని ప్రదర్శిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రపంచంలోనే అతిపెద్ద విమాన వాహక నౌక అయిన యూఎస్ఎస్ జెరాల్డ్ ఆర్. ఫోర్డ్‌ను కరేబియన్ సముద్రం నుంచి మధ్యప్రాచ్యం వైపు తరలిస్తోంది. ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని మరింత పెంచేందుకే ఈ చర్య తీసుకున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఇరాన్‌తో అణు కార్యక్రమంపై చర్చలు విఫలమైతే సైనిక చర్యకు వెనుకాడబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవలే హెచ్చరించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. ప్రస్తుతం ఒమన్ వేదికగా ఇరు దేశాల మధ్య పరోక్షంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ చర్చలు కొలిక్కి రాకపోతే దాడులకు దిగేందుకైనా సిద్ధమేనని అమెరికా సంకేతాలిస్తున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. పశ్చిమాసియాలో ఇప్పటికే యూఎస్ఎస్ అబ్రహం లింకన్ విమాన వాహక నౌక సమూహం మోహరించి ఉంది. ఇప్పుడు జెరాల్డ్ ఫోర్డ్ కూడా చేరనుండటంతో ఆ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు శక్తివంతమైన విమాన వాహక నౌకలు అందుబాటులో ఉంటాయి.

న్యూయార్క్ టైమ్స్ కథనం ప్రకారం, కరేబియన్‌లో ఉన్న జెరాల్డ్ ఫోర్డ్ స్ట్రైక్ గ్రూప్... అట్లాంటిక్ మహాసముద్రం, మధ్యధరా సముద్రం మీదుగా పర్షియన్ గల్ఫ్ వైపు పయనిస్తోంది. ఈ నౌకతో పాటు యూఎస్ఎస్ ఫ్రాంక్ ఈ. పీటర్సన్ జూనియర్, యూఎస్ఎస్ స్ప్రూయాన్స్, యూఎస్ఎస్ మిషెల్ మార్ఫీ వంటి అత్యాధునిక డిస్ట్రాయర్లు కూడా ఈ బృందంలో ఉన్నాయి. ఈ విమానవాహక నౌక మే నెల ఆరంభం వరకు మధ్యప్రాచ్యంలోనే ఉండే అవకాశం ఉందని, దీంతో దీని మోహరింపు కాలం 10 నెలలకు

పొడిగించవచ్చని తెలుస్తోంది. గతంలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను బంధించేందుకు అమెరికా చేపట్టిన సైనిక చర్యలో జెరాల్డ్ ఫోర్డ్ నుంచే యుద్ధ విమానాలు పాల్గొన్నాయని నివేదికలు వచ్చాయి. ఈ నేపథ్యంలో ఇరాన్‌పై సైనిక ఒత్తిడిని తీవ్రతరం చేసేందుకే అమెరికా ఈ చర్య తీసుకుందని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ భారీ యుద్ధ నౌక తరలింపు పశ్చిమాసియాలో కొత్త ఆందోళనలకు దారితీస్తోంది. ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగితే పరిస్థితి చేయిదాటిపోయే ప్రమాదం ఉందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

## తిరుమలలో అపచారాలకు నాటి పాలక మండలే కారణం

పాలక మండళ్లు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే దేవాలయాల్లో ఎలాంటి అపచారాలు, తప్పులు జరగవని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో తిరుమల వంటి పుణ్యక్షేత్రంలోనే ఎన్నో అపచారాలు జరిగాయని, నాటి పాలక మండలి సరిగ్గా పనిచేసి ఉంటే ఆ పరిస్థితి వచ్చేది కాదని ఆయన విమర్శించారు. రాజకీయాలకు అతీతంగా ఆలయాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సూచించారు. శుక్రవారం సచివాలయం నుంచి శ్రీకాళహస్తి గిరిప్రదక్షిణ మార్గాన్ని పవన్ కల్యాణ్ వర్చువల్‌గా ప్రారంభించారు. సుమారు రూ.10 కోట్ల వ్యయంతో ఈ రహదారిని నిర్మించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్ లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. "మన ఆలయాలు నాగరికతకు, సంస్కృతికి, వారసత్వానికి చిహ్నాలు. వాటి పరిరక్షణ మనందరి బాధ్యత. గత ప్రభుత్వం ఆలయాల పరిరక్షణను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి నేతృత్వంలో ఆలయాల అభివృద్ధికి, ధర్మ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్నాం," అని అన్నారు. అరుణాచలంలో మాదిరిగా శ్రీకాళహస్తిలోనూ గిరిప్రదక్షిణ చేయాలన్న కోరిక తనకు ఉందని, త్వరలోనే క్షేత్రాన్ని సందర్శించి స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటానని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మార్గనిర్దేశకత్వంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలోని ఆలయాలను అభివృద్ధి చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. దేవాదాయ శాఖ సహకారంతో రూ.40 కోట్లకు పైగా నిధులతో 22 ప్రధాన దేవాలయాలకు రహదారి వసతి కల్పిస్తున్నామని తెలిపారు. కోటప్పకొండ, వాడపల్లి సహా అనేక క్షేత్రాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. శివరాత్రి బ్రహ్మోత్సవాల అనంతరం గిరిప్రదక్షిణ మార్గంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అరుణాచలం తరహాలో ప్రతి పౌర్ణమికీ శ్రీకాళహస్తిలో కైలాసగిరి ప్రదక్షిణ నిర్వహించాలని నూతన పాలక మండలికి ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆలయ ఛైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, ఆలయ ఈవో బాపిరెడ్డి, ఇతర అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బోణి కొట్టిన జనసేన

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన పార్టీ బోణి కొట్టింది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 14వ వార్డులో జనసేన అభ్యర్థి సమీప ప్రత్యర్థిపై విజయకేతనం ఎగురవేశారు. ఈ విజయం జనసేన శ్రేణుల్లో మంచి ఉత్సాహాన్ని నింపింది. పార్టీ అధినేత పవన్ కల్యాణ్ నేరుగా ప్రచారంలో పాల్గొనకపోయినా, స్థానిక నాయకత్వం, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో చేసిన కృషి ఈ గెలుపుకు కీలకంగా నిలిచింది. ముఖ్యంగా యువత, మార్పు కోరుకునే ఓటర్లు జనసేన వైపు మొగ్గు చూపినట్టు తెలుస్తోంది. తెలంగాణలో బలపడాలని చూస్తున్న జనసేనకు ఈ విజయం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. నేరేడుచర్లలో జనసేన కార్యకర్తల్లో ఇప్పుడు కొత్త ఉత్తేజం కనిపిస్తోంది. మొత్తం 200కు పైగా స్థానాల్లో పోటీ చేసిన జనసేనకు ఈ మొదటి గెలుపు మంచి ఊపునిస్తోంది.

# అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా?

- మొదటి పేజీ తరువాయి

విమర్శలు గుప్పించారు. అంబటి రాంబాబు తల్లిని తిడితే ఒకటి... మీ తల్లిని అంటే ఒకటా? అని ఆయన ప్రశ్నించారు. మహిళల విషయంలో ఎవరు తప్పు చేసినా తప్పేనని అన్నారు. అంబటి రాంబాబు తల్లిని తిట్టిన వీడియోలు ఉన్నాయని తెలిపారు. అంబటిపై దాడి చేయడం వల్లే ఆయన ఘాటుగా స్పందించారని బొత్స అన్నారు. ఆయన విజ్ఞత కలిగిన వ్యక్తి కాబట్టే క్షమాపణ చెప్పారని తెలిపారు. అంబటిని వేధించిన వారంతా భవిష్యత్తుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధుల ఇళ్లపై దాడి చేయడం సరికాదని అన్నారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిపై కూడా దాడి చేశారని విమర్శించారు. మహిళలను బయటకు తీసుకొచ్చి రాజకీయ మైలేజీ కోసం ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## రణవీర్ సింగ్ ను చంపేస్తామంటూ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులు

బాలీవుడ్ లో ప్రముఖ నటుడు రణ్ వీర్ సింగ్ కు బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వచ్చాయి. రణ్ వీర్ ను, అతడి వద్ద పనిచేస్తున్న వారినీ చంపేస్తానని దుండగుడు హెచ్చరించాడు. ప్రముఖ దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇదే తరహా బెదిరింపులు చేశాడు. ఈ మేరకు వాట్సాప్ లో ఓ ఆడియో సందేశం పంపించినట్లు సమాచారం. ఈ మెసేజ్ తో బాలీవుడ్ లో కలకలం రేగుతోంది. తనను తాను బిష్ణోయ్ అనుచరుడిగా పేర్కొంటూ హ్యారీ బాక్సర్ అనే వ్యక్తి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. తన డిమాండ్లను అంగీకరించకపోతే వారితో పాటు వారి సిబ్బందినీ హత్య చేస్తామని హెచ్చరించాడు.

**మెసేజ్ లో ఏముందంటే..**

"రణ్ వీర్ సింగ్.. నీ భవిష్యత్తులో ఏడు తరాలు గుర్తుండిపోయేలా నిన్ను హత్య చేస్తాం. నువ్వు మా బెదిరింపులను లెక్క చేయకపోగా మిగతా వారికీ ఉచిత సలహాలు ఇస్తున్నావు. పోలీసులకు ఫిర్యాదు చేసేలా వారిని ప్రోత్సహిస్తున్నావు. నువ్వు కూడా ఓ కంప్లైంట్ చేసినట్టున్నావు.. పర్వాలేదు. ఇక నీకు మామూలుగా చెప్పం. నీ దగ్గర ఎవరెవరు పనిచేస్తున్నారు. వారు ఎప్పుడు వస్తారు, ఎప్పుడు వెళతారు.. వారి కుటుంబాలు ఎక్కడ ఉంటున్నాయనే వివరాలు మొత్తం మా దగ్గర ఉన్నాయి. వారితో మొదలు పెడతాం. ఒక్కొక్కరినీ టార్గెట్ చేసి చంపేస్తుంటే అప్పుడు నీకు తెలిసివస్తుంది. నీకు ఇంకా టైముంది. హత్యలు మొదలయ్యే లోపే మేలుకో" అంటూ దుండగుడు బెదిరించాడు. దర్శకుడు రోహిత్ శెట్టికి కూడా ఇది వర్తిస్తుందని హెచ్చరించాడు.

## ఒక్క ఓటుతో వరించిన విజయం

- మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ అభ్యర్థులను విజయం వరించింది. కల్వకుర్తి మున్సిపాలిటీలోని పదో వార్డులో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల మధ్య విజయం దోబూచులాడింది. తొలుత కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ కు రెండు ఓట్ల మెజారిటీ రాగా బీఆర్ఎస్ అభ్యర్థి తాహిర్ రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకున్నారు. దీంతో అధికారులు మరోసారి ఓట్లు లెక్కించగా.. ఎజాస్ కు 259 ఓట్లు, తాహిర్ కు 258 ఓట్లు వచ్చాయి. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి ఎజాస్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

**పరకాలలో..**

పరకాల మున్సిపాలిటీలోని 17వ వార్డు ఫలితాల్లో కాంగ్రెస్ అభ్యర్థి బొచ్చు సుభద్రకు 369 ఓట్లు పోలవగా.. బీఆర్ఎస్ అభ్యర్థి శనిగరపు రజినికి 368 ఓట్లు వచ్చాయి. దీంతో రజిని రీకౌంటింగ్ కు దరఖాస్తు చేసుకోగా రెండోసారి కౌంటింగ్ చేసినా ఫలితంలో మార్పులేదు. దీంతో కాంగ్రెస్ అభ్యర్థి బొచ్చు సుభద్ర గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

## వచ్చేది వేసవి కాలం... నిప్పుతో జాగ్రత్త

- మొదటి పేజీ తరువాయి

పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఓ అవగాహనా కార్యక్రమంలో ఏవీ రంగనాథ్ మాట్లాడుతూ, "కేవలం 30 సెకన్ల వ్యవధిలోనే మంటలు వేగంగా వ్యాపించే అవకాశం ఉంది. నగరంలో గతంలో జరిగిన అనేక అగ్ని ప్రమాదాలను విశ్లేషిస్తే, నిబంధనలను ఉల్లంఘించడమే ప్రధాన కారణంగా స్పష్టమవుతోంది" అని తెలిపారు. వేసవిలో పొడి వాతావరణం కారణంగా ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. ఈ నేపథ్యంలో హైడ్రా అగ్ని ప్రమాదాల నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించిందని కమిషనర్ వివరించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. నిబంధనలను తు.చ. తప్పకుండా పాటిస్తేనే ప్రమాదాలను నివారించగలమని, తద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని అరికట్టవచ్చని ఏవీ రంగనాథ్ స్పష్టం చేశారు.

## 'వందేమాతరం' పూర్తి గీతాన్ని పంచుకున్న విజయసాయిరెడ్డి... కీలక వ్యాఖ్యలతో ట్వీట్!

ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉండదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?" అని ప్రశ్నించారు. గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.

# కుటుంబ కలహాలతో విషం తీసుకున్న భార్యాభర్తలు

## -మృతి చెందిన భార్య

గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13 : గంగవరం మండలం ఏటిపల్లి గ్రామానికి చెందిన బొర్రా శీరిషా, అబ్బాయి దంపతులు ఇద్దరు కుటుంబం కలహాలు కారణంగా భార్య బొర్రా శీరిషా, అబ్బాయిలు పాయిజన్ తీసుకోగా భార్య శీరిషా మృతి చెందగా భర్త అబ్బాయి రాజమండ్రి ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నాడని ఏ ఎస్సై మహర్షి తెలిపారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం రాత్రి గంగవరం ఏఎస్సై మహర్షి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శీరిష(33) గురువారం రాత్రి పాయిజన్ తీసుకొని స్పృహ కోల్పుగా, భర్త అబ్బాయి కూడా పాయిజన్ తాగాడన్నారు. ఇది తెలుసుకున్న బంధువులు వారిని అడ్డతీగల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శీరిషా (33) మృతి చెందిందన్నారు. భర్త బొర్రా అబ్బాయి (35) ఆరోగ్య పరిస్థితి ఆందోళన ఉండడంతో రాజమండ్రి ఆసుపత్రి తరలించగా వైద్య సేవలు పొందుతున్నట్లు గంగవరం ఏఎస్సై మహర్షి తెలిపారు. శీరిషా తల్లి భద్రమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వచ్చి మాట్లాడే దమ్ముందా?

## - రాచకొండ లక్ష్మయ్య...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 13.

జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నన్ని రోజులు 150 మంది ఉన్నారు అని మాట్లాడేవారు కానీ ఈరోజు ఏమైంది ఆరోజు చంద్రబాబు నాయుడుకి 23 సీట్లు వచ్చాయి దమ్ముగా ధైర్యంగా అసెంబ్లీకి వచ్చారు అసెంబ్లీలో ప్రజల పక్షాన నిలబడి మాట్లాడారు కానీ ఈ రోజు జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి రావాలి అంటే గజగజ వణికి పోతున్నాడు ఎందుకు ఆ రోజు151 సీట్లు ఉన్నాయన్న అధికార అహంకారంతో. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎమ్మెల్యేలు ప్రతిపక్షాలను అసెంబ్లీలోనే ఏ విధంగా తిడుతుంటే జగన్మోహన్ రెడ్డి నవ్వుతూ ఏ విధంగా నవ్వుతూ ఎంజాయ్ చేశాడు. ఈరోజు అదే అసెంబ్లీ ఎన్నికల్లో 11 సీట్లకు పడిపోగానే. అదే అసెంబ్లీలో తనని కూడా అదేవిధంగా అవమానిస్తారో అనే భయంతో మొహం మీద నెత్తుటి చుక్క లేకుండా బిగుసుకుపోయాడు. ఏదో తన అభిమానులు బిల్డప్పులు ఇవ్వాల్సిందే తప్ప తనలో ఇసుమంత ధైర్యం కూడా లేదని స్పష్టంగా. జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య చెబుతున్నాడు వేల టన్నులకొద్దీ భయం మొహం లో స్పష్టంగా కనిపిస్తోందని లక్ష్మయ్య అన్నారు. అదః పాతాళానికి తొక్కడం అంటే ఇదేనేమో ప్రజల కూడా తెలివిగా ఆలోచన చేసి నాలుగు సంవత్సరాలు ఓర్పుగా పట్టుకొని జగన్మోహన్ రెడ్డికి ఏ విధంగా సమాధానం చెప్పాలో ఆ విధంగా ఎలక్షన్ టైం లో బుద్ధి చెప్పారు అయినా కూడా మా జగన్మోహన్ రెడ్డికి అలాంటి ఏమి కనపడవు. మనము ఎందుకు ఓడిపోయినాము అనే ఆలోచన లేదు రప రప



నరుకుతాం అడ్డొచ్చినోడిని మాకు ఎదురు మాట్లాడిన వారిని ఏదైనా చేస్తాం అనేదానంలో ఉంటున్న జగన్మోహన్ రెడ్డి ఇప్పుడు కైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలతో మంచిగా మాట్లాడటం నేర్చుకో అని జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు



# అంబటి రాంబాబు మతి భ్రమించి మాట్లాడుతున్నాడు...

## -టిడిపి అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు...

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 13.

చిన్నప్పుడు పిచ్చి చేష్టలు చేసిన బుద్ధి లో మార్పు రావాలి అంబటి రాంబాబుకి వయసు పెరుగుతుంది కానీ బుద్ధిలో మార్పు రావట్లేదు అతను రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని ఒక కుట్ర చేయటం ద్వారా ఆ కుట్రని పోలీసులు భగ్నం చేయటం ద్వారా ఆ ప్రయత్నంలో పోలీసులు సీఎం చంద్రబాబు నాయుడుని బూతులుతిట్టి గొడవల్ని సృష్టించాలని చూస్తే పోలీసులు అంబటి ని అరెస్టు చేశారు, అంబటి రాంబాబు హవ భావాలతో ప్రజలను రెచ్చగొట్టే కార్యక్రమం చేస్తున్నారు. సినిమా డైలాగులు సినిమా యాక్షన్లు చేస్తే ప్రజలు ఎవ్వరు కూడా ఇక్కడ రెచ్చిపోరు అది గుర్తుపెట్టుకోవాలి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు. కూటమి ప్రభుత్వం అధికార ప్రతినిధి చిట్టిబాబు మాట్లాడుతూ. ఇదంతా రాష్ట్ర ప్రజలు చూశారు అయితే జగన్మోహన్ రెడ్డి నేర ఆలోచనలు చిత్రంగా విచిత్రంగా ఉంటాయి,జైలుకెళ్లిన అంబటి రాంబాబుని ఒక గొప్ప నాయకుడిగా,చిత్రీకరించాలని ఒక కులానికి నాయకుడిగా చిత్రకరించాలని చాలా ప్రయత్నాలు చేశాడు జగన్మోహన్ రెడ్డి,అంబటి రాంబాబు జైలుకెళ్లిన పరివర్తన మార్చుకోలా పద్ధతి మార్చుకోలా సినిమా డైలాగులు సినిమా స్టెప్పులు వేస్తున్నాడు,జైలు అధికారులు కూడా అంబటి రాంబాబు పద్ధతి మార్చాలా..ఈ కార్యక్రమానికి పాల్గొన్నవారు జిల్లా అధ్యక్షుడు పిల్లి. మాణిక్యరావు అధికార పార్టీ ప్రతిబాబు, అధికార పార్టీ అభ్యర్థి తాళ్ల వెంకటేష్ యాదవ్ మరియు హనుమంతరావు.



# భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

## -ఆర్డీవో గ్లోరియా:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 13:

మహాశివరాత్రిని పురస్కరించుకుని స్వామి వారిని దర్శించుకునే భక్తులకు ఏటువంటి సమస్యలు తలెత్తకుండా దేవస్థానం కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేయాలని బాపట్ల ఆర్డిఓ గ్లోరియా అన్నారు. బాపట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాలతో బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి డీఎస్పీ జగదీష్ నాయక్,తహసిల్దార్ షలీమా, దేవస్థానం కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో గ్లోరియా మాట్లాడుతూ శివరాత్రి పురస్కరించుకొని స్వామివారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకోవడానికి వస్తారని వచ్చే ప్రతి ఒక్కరికి ఏటువంటి అవంతరాలు ఎదురవకుండా పగడ్బందీగా చర్యలు తీసుకోవడంతో పాటు గుంటూరు బాపట్లకు ప్రధాన రహదారి అయిన దారిలో ట్రాఫిక్ సమస్య లేకుండా పోలీసులు జాగ్రత్త తీసుకోవాలన్నారు. భక్తులకు దేవస్థానం నుండి మెడికల్ క్యాంప్, మంచినీటి సౌకర్యం,బయో టాయిలెట్స్, తదితర సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా పూజా కార్యక్రమాలు జరగాలని అందుకు తగ్గట్టుగా దేవస్థానం కమిటీ సభ్యులు ప్రణాళికతో కార్యక్రమాలను రూపొందించుకోవాలని వివరించారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసరావు గ్రామస్తులు ఉన్నారు

# ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన 108 సిబ్బంది

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి 13:

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సర్వీస్ లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈఎంటి మరియు పైలట్లకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదనంగా జీతం పెంచిన నేపథ్యంలో భట్టిప్రోలు 108 సిబ్బంది సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే ఉద్యోగం యొక్క జీతం రూ 2,000 లు పెంచడంతోపాటు ఐదు,పది సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్ గ్రేడ్ చేసేందుకు నిర్ణయించడం ద్వారా ఉద్యోగులకు మరింత ఆర్థిక వేసులుబాటును అందించారన్నారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలకు ఉద్యోగులైన ఈఎంటి మరియు పైలెట్లు అందరూ హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈనెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏకైక సంఘం అయిన ఏపీ 108 సర్వీస్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్,సీఎం చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా భవ్య హెల్త్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పాంప్లెట్లను, ముఖ్యమంత్రి చిత్ర పటాలను వాహనం ముందు ప్రదర్శిస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఎంటిలు సముద్ర మహేష్,పైలెట్లు జ్ఞాన సుందరరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు బస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఏ. తమీమ్ అన్సారియా..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 13.

గుంటూరు ఆర్టీసీ బస్ స్టేషన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాఆకస్మికంగా తనిఖీ చేసి కనీస వసతులు మెరుగుపరచాలని ఆదేశించారు.మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత, ఆహార నాణ్యత, ధరలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతి రోజు పర్యవేక్షణతో ప్రయాణీకులకు శుభ్రమైన, సురక్షిత వాతావరణం కల్పించాలని స్పష్టం చేశారు. ప్రజల సంతృప్తి పెరగడం లక్ష్యమన్నారు...



# గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపం.. ఎమ్మెల్యే గళ్ళా మాధవి...


బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 13.

గవర్నర్ ప్రసంగం కేవలం ఒక సాంప్రదాయం మాత్రమే కాకుండా ప్రభుత్వ బాధ్యతకు ప్రతిరూపమని, కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ.. గవర్నర్ ప్రసంగంలో గత అనుభవాలు, నేటి విజయాలు, భవిష్యత్తు ప్రణాళికలను సమగ్రంగా ప్రతిబింబించారని, గత పాలకుల విధానాల వల్ల ఏర్పడిన దుష్పరిణామాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఒక యుద్ధం ఒక రాజ్యాన్ని ఎంతకాలం ప్రభావితం చేస్తుందో, అలానే గత విధ్వంసం కూడా రాష్ట్రాన్ని ప్రభావితం చేసిందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అయితే నేడు ఆ విధ్వంసాన్ని అధిగమిస్తూ కుప్పకూలిపోయిన వ్యవస్థలను పునర్నిర్మాణం చేస్తూ రాష్ట్రం ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

గత రెండు సంవత్సరాల్లో సంక్షేమంతో పాటు అభివృద్ధిని సమన్వయంగా అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం శాఖల వారీగా సంస్కరణలు చేపడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి వివరించారు. ఆర్థిక, విద్య, ఐటి, వైద్య, వ్యవసాయం, విద్యుత్, నీటిపారుదల, పంచాయితీరాజ్, హోం శాఖలలో అమలు చేస్తున్న కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని చెప్పారు. ఈ పాలన శైలి మహా సామ్రాట్ శ్రీకృష్ణదేవరాయల పాలనను స్మరింపజేస్తోందని,రాష్ట్ర భవిష్యత్తును రూపకల్పన చేసే దిశగా డేటా సెంటర్, ఏఐ సిటీ, డ్రోన్ సిటీ, స్టార్టప్ వ్యాలీ వంటి ప్రణాళికలు అమలు అవుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ఇవి అమరావతి క్యాపిటల్ రీజియన్‌ను ప్రపంచ స్థాయిలో నిలబెట్టేలా చేస్తాయని, రాష్ట్రాన్ని దూరదృష్టితో ముందుకు తీసుకువెళ్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలిపారు. ఆ ఆలోచనలకు రెట్టింపు శక్తిని అందిస్తున్న ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని అభినందించారు. రాష్ట్ర అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విశాఖ ఉత్సవ్, యోగాంధ్రా 2025, సారస్ మేళా వంటి కార్యక్రమాలు రాష్ట్ర ప్రతిష్ఠను పెంచాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను, యువతలో రాజకీయాల పట్ల మరియు పరిపాలన పట్ల గౌరవాన్ని పెంపొందిస్తున్నాయని, ఇలాంటి నిర్మాణాత్మక ప్రభుత్వంలో భాగస్వామ్యం కావడం తనకు గర్వకారణమని పేర్కొంటూ, గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలపడానికి అవకాశం కల్పించిన సభాపతికి కృతజ్ఞతలు తెలిపారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# వైసీపీ అస్తవ్యస్త విధానాలతో తప్పని ఇబ్బందులు

**-రెవెన్యూ అర్జీల పరిష్కారంలో గందరగోళం**
**-అర్జీల్లో 10 శాతం కూడా పరిష్కారం కాలేదు**
**-ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న అధికారులు**
**-అర్జీల పరిష్కారానికి స్పష్టమైన విధానం ఉండాలి**
**-అసెంబ్లీలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు గళం**

అమరావతి:పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 13

వైసీపీ ప్రభుత్వ హయాంలో అవలంబించిన అస్తవ్యస్త రెవెన్యూ విధానాల ప్రభావం ఇప్పటికీ రాష్ట్రాన్ని వెంటాడుతోందని పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీలో రెవెన్యూ సమస్యలపై జరిగిన చర్చలో ఆయన ప్రభుత్వ దృష్టికి పలు కీలక అంశాలను తీసుకువచ్చారు. గత పాలకుల నిర్ణయాలతో ప్రజలు అనేక అవస్థలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. ఆ సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. రెవెన్యూ అర్జీల పరిష్కారంలో కొందరు అధికారుల తీరు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్నారు. దీనికి ఉదాహరణ అధికారులు వెల్లడించిన గణాంకాలే ప్రత్యక్ష సాక్ష్యం అన్నారు.

**అర్జీల పరిష్కారానికి స్పష్టమైన విధానం కావాలి**

రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ అర్జీల పరిష్కారంలో స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నారు. సమస్య పరిష్కారమైందని రికార్డుల్లో చూపిస్తున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి భిన్నంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

రెండు లక్షల 33 వేల అర్జీలు అందగా, అందులో కేవలం వెయ్యి సమస్యలే నిజంగా పరిష్కారమయ్యాయని, మిగతావి పరిష్కారం కాకుండానే 'పరిష్కరించాం' అని నమోదు చేశారని ఆయన ఆరోపించారు. ఇది ప్రభుత్వాన్ని అధికారులు తప్పుదోవ పట్టిస్తున్నారనే సంకేతమని అన్నారు.

**అధికారుల నిర్లక్ష్యం వల్లే సమస్యలు'**

రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని ఎమ్మెల్యే విమర్శించారు. అర్జీదారుడితో మాట్లాడకుండా, కేవలం ఒక సమాధానం ఇచ్చి ఫైల్ మూసివేయడం ద్వారా సమస్యను పరిష్కరించినట్టుగా చూపిస్తున్నారని పేర్కొన్నారు. దీనివల్ల తరతరాలుగా సాగుతున్న భూ హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

**ఈనామ్ సెటిల్‌మెంట్ భూముల సమస్యపై ఆవేదన**

పర్చూరు నియోజకవర్గంలోని నాలుగు గ్రామాల్లో సుమారు 5,000 మంది రైతులు ఈనామ్ సెటిల్‌మెంట్ భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. అరెకరం, పావు ఎకరం, 10 సెంట్లు, 20 సెంట్లు వంటి చిన్నచిన్న భూములపై



హక్కులు ఉన్న రైతులు గత రెండు సంవత్సరాలుగా పరిష్కారం కోసం తిరుగుతున్నా, స్పష్టమైన పురోగతి కనిపించలేదని పేర్కొన్నారు. రెవెన్యూ మంత్రిని 50 సార్లు ఆదికారులతో మాట్లాడినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పర్చూరులో 10 శాతం కూడా పరిష్కారం కాలేదు**

పర్చూరు నియోజకవర్గంలో 839 రెవెన్యూ సమస్యలు పరిష్కరించామని అధికారులు నివేదికలో పేర్కొన్నప్పటికీ, వాస్తవానికి 10 శాతం కూడా పరిష్కారం కాలేదని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు. కేవలం గణాంకాల పరంగా మాత్రమే పరిష్కారం చూపించి, ప్రజలకు ప్రయోజనం కలగలేదని అన్నారు.

**'స్పష్టమైన విధానం లేకపోతే మార్పు కష్టమే**

ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో సమస్యల పరిష్కారానికి ప్రయత్నాలు ప్రారంభించినప్పటికీ, పూర్తి స్థాయి ఫలితాలు రావాలంటే స్పష్టమైన విధానాన్ని అమలు చేయాలని ఎమ్మెల్యే కోరారు. అధికారుల్లో బాధ్యతాయుత వైఖరి లేకపోతే ప్రభుత్వం ఎన్ని మార్గదర్శకాలు జారీ చేసినా ప్రయోజనం ఉండదని హెచ్చరించారు.

**త్వరితగతిన పరిష్కారం కోరుతూ విజ్ఞప్తి**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విధానాన్ని రూపొందించి, గడువుతో కూడిన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి అసెంబ్లీలో ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని కోరారు.రెవెన్యూ వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, అర్జీదారులకు న్యాయం చేయడమే ప్రభుత్వ బాధ్యత అని ఎమ్మెల్యే ఏలూరి స్పష్టం చేశారు.

# గిరిజన సంక్షేమ శాఖ బాల్దికల ఆశ్రమం పాఠశాలలో సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న విద్యార్థినిలు...





అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి 13 :- అడ్డతీగల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు సీజనల్ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులను ఆసుపత్రి కి తరలించి మెరుగైన వైద్యం చేయించడం జరిగిందని, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు. స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి ప్రాజెక్ట్ అధికారి వారి ఛాంబర్ లో పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ, అడ్డతీగల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదిమంది విద్యార్థులకు జ్వరము, దగ్గు వ్యాధులతో బాధపడుతున్న వారిని అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్కు వైద్య సేవల కోసం తీసుకొని వెళ్లి రక్త పరీక్షలు చేయించడం జరిగిందని, పదిమంది విద్యార్థులలో ఎనిమిది మంది విద్యార్థులకు జలుబు, దగ్గుకి మందులిచ్చి 8 మంది విద్యార్థులను ఆశ్రమ పాఠశాలకు తీసుకొని వెళ్లడం జరిగిందని, మిగతా ఇద్దరు విద్యార్థులకు జ్వరము దగ్గ తలపోటు ఉండటం వలన ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవల కొరకు ఆసుపత్రిలోనే జాయిన్ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అడ్డతీగల గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలలో మొత్తం 424 మంది విద్యార్థులు ఉన్నారని ఆయన తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం డిఎం అండ్ హెచ్ ఓ సరిత ఆశ్రమం పాఠశాలను సందర్శించి విద్యార్థినిల ఆరోగ్యాన్ని పర్యవేక్షించారు అనంతరం డిఎం అండ్ హెచ్ ఓ మాట్లాడుతూ విద్యార్థినిల ఆరోగ్యం నిలకడగా ఉందని ఆరోగ్యశాఖ సిబ్బందిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు



# శివ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జీవితప్ర జీవన గాథ పోటీ అధివేశం

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 13: శుక్రవారం రోజున శివ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సందు మాజీపేట్రుం సందు కమ్యూనిటీ మెడిసిన్ విభాగం వారు జూ×జ-012-2026 అంతర్వేది క్రేన్ 3వ సంవత్సరం విద్యార్థులతో పోటీ అధివేశం ఏర్పాటు చేసింది. ప్రిన్సిపాల్ డాక్టర్. టి.టి.కె. రెడ్డి జీవితప్ర జీవన గాథ అంశంపై ప్రారంభోత్సవం చేశారు. విభాగం వైస్



ప్రిన్సిపాల్ డాక్టర్. టి. సర్వేరాడ్, డాక్టర్. గోపాలత, డాక్టర్. రెత్నమంజుల, డా. శ్రీన పాల్గొన్నారు. మొత్తంగా 8 జాతీయ పోటీలలో గెంతిన విద్యార్థి, ఎన్నారై, అర్ధమేధ సింద్రోమ్, విసెమ్స్ గెంతినం, ఆశ్రమం విజయం, అయిమ్స్ మంగళగిరి, ప్రభుత్వ కళాశాల విజయం మరియు మాజీవిద్యార్థి తల్లిపడుగో, మహావిద్యాలయ ఉపాధ్యాయ జాను, పీజీమ్స్ గెంతినం తీర్పులు మలవడిన ఇచ్చింది. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులు మరియు గెంతిన విద్యార్థులకు విమానుతులు సత్కారంబుం ఇవ్వబడిన. ఈ కార్యక్రమాన్ని అధ్యక్షత వహించిన వారిని అభినందిస్తూ, ఈ సందర్భంగా జీఎంసీ మాజీవిద్యార్థి డాక్టర్. రెడ్డి మాట్లాడుతూ తీర్పు విషయాలు ఇప్పట్లో తీర్పు జిల్లాను గెంతిన జ్ఞానం, విజయాలు మెరిసు అని చెప్పారు.

# బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 13: చిలకలూరిపేట : బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సుగాలి కాలనీ నందు తన ఓటు హక్కును వినియోగించుకున్న శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమం, న్యాయవ్యవస్థ బలోపేతం మరియు పారదర్శక పరిపాలనకు బార్ కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, న్యాయంగా నిర్వహించ బడుతున్నందుకు నిర్వాహకులను అభినందించారు. ఒకవైపు శాసనమండలి సమావేశాలలో బిజీగా ఉంటూ ఆ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలు లేవనెత్తుతూ, మరోవైపు జరుగుతున్న బార్ కౌన్సిల్ ఎన్నికలలో పాల్గొని తన ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రజాస్వామ్యం పట్ల మర్రి రాజశేఖర్ కి ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పలువురు అభిప్రాయపడ్డారు



# పెద్దపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్తుకు అంతరాయం

భట్టిప్రోలు, పెన్ పవర్ ఫిబ్రవరి,13:
మండలంలోని పెదపులివర్రు సబ్ స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం గం 8:00 ల నుండి మధ్యాహ్నం గం 02:00 ల వరకు సబ్ స్టేషన్ నందు గల మరమ్మత్తుల కారణంగా విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతుందని రేపల్లె డిప్యూటీ ఈ ఈ ఓ ఎస్ డి శ్యామ సుధాకర్ బాబు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూర్పు పాలెం,ఓలేరు, గొరిగపూడి,కోళ్లపాలెం పెసర్లం,పెదలంక, చింతమోటు, పెద్దపులివర్రు గ్రామ పరిధిలో విద్యుత్తు సరఫరా కు అంతరాయం ఏర్పడుతుందన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించవలసిందిగా ఆయన కోరారు.

# పూర్తి గీతాన్ని ఆలపించాలన్న కేంద్రం నిర్ణయాన్ని స్వాగతించాలి

, పెన్ పవర్, ఫిబ్రవరి 13 ఇప్పటివరకు మనం పాడుతున్న వందేమాతరం గీతం సగమేనని తెలుసా?... అయితే పూర్తి గీతం ఎలా ఉంటుందో రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి తన ట్వీట్ లో పంచుకున్నారు. వందేమాతరం' పూర్తి గీతాన్ని తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంటూ ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటివరకు పాడిన సగం గీతం బానిసత్వానికి నిదర్శనమని, ఈ దుస్థితిని మార్చి పూర్తి 'వందేమాతరం' గీతాన్ని ఆలపించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిఒక్కరూ సమర్థించాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విజయసాయి తన అభిప్రాయాన్ని వివరిస్తూ, "విదేశీ పాలకులు వెళ్లిపోయినా, విదేశీ మతాలు మన మధ్యే మిగిలిపోయాయి. అవి మన సంస్కృతిపై పరిపాలన చేయాలని చూస్తున్నాయి. భారతదేశంలో పుట్టిన మనకు మనసు ఉందదా? ఇప్పటికీ బానిసత్వపు సంకెళ్లేనా?" అని ప్రశ్నించారు.గత 120 సంవత్సరాలుగా విదేశీ మతాల వారు ఏమనుకుంటారోనన్న భయంతోనే సగం 'వందేమాతరం' గీతాన్ని పాడామా..? అని ఆయన నిలదీశారు. "మన జాతీయ గేయంలో మన అమ్మవార్ల పేర్లు ఉండకూడదా?" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుస్థితిని మార్చి, పూర్తి 'వందేమాతరం' గీతాన్ని పాడాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని విజయసాయిరెడ్డి కోరారు.



# మినీ వ్యాను- ద్విచక్ర వాహన ఢీ

## -వ్యక్తికి తీవ్ర గాయాలు

గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 13 : గంగవరం మండలం మొల్లేరు గ్రామం వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్రవాహనదారుడుకి తీవ్ర గాయాలయ్యాని గంగవరం ఏఎస్సై మహర్షి తెలిపారు. మొల్లేరు వద్ద మినీ వ్యాను(ఐసీక్రీమ్ వ్యాను), ద్విచక్ర వాహన ఢీ కొన్న ప్రమాదంలో మొల్లేరు గ్రామానికి చెందిన జవ్వాది సత్యనారాయణ (50) కు తీవ్ర గాయాలు కాగా వైద్య చికిత్స కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు ఆయన తెలిపారు.



## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వై.యస్ షర్మిల ను మర్యాదపూర్వకంగా కలసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి సెక్రెటరీ గంటా అంజి బాబు...

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 13:
కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని షర్మిల తో మాట్లాడిన గంటా అంజిబాబు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులను కలుపుకుంటూ పార్టీ కోసం రాబోయే రోజుల్లో తనదైన శైలిలో మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు షర్మిల తో అంజి బాబు మాట్లాడారు. ప్రధానంగా బాపట్ల లో కాంగ్రెస్ పార్టీ ఓవైపు అన్ని మున్సిపాలిటీలలో నాయకులను సమన్వయం చేసుకుంటూ ముందస్తుగా ఎన్నికలకు ప్రణాళికను రూపొందిస్తున్నామని అంజిబాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధోనిపూడి దేవరాజు, సేలం సాగర్, చింతా బాబురావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....



## కోటప్పకొండ మహోత్సవానికి విచ్చేసే భక్తులందరికీ,పేట అర్బన్ సీఐ రమేష్ సూచనలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 13:
చిలకలూరిపేట : ఫిబ్రవరి 15న జరగనున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కోటప్పకొండ క్షేత్రానికి తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం చిలకలూరిపేట టౌన్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ రమేష్ మాట్లాడుతూ ఈ ఏడాది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈసారి కొత్తగా ఎన్ఎస్-16 హైవే బైపాస్ మార్గం ద్వారా కోటప్పకొండకు వెళ్లేందుకు భక్తులకు అవకాశం కల్పించామని ఆయన వెల్లడించారు.భక్తుల రవాణా సౌకర్యం కోసం పురుషోత్తమపట్నం ఎక్స్ రోడ్డు వద్ద ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు. అక్కడి నుండి సుమారు 100 ఆర్టీసీ బస్సులు, భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. అలాగే, భారీగా తరలివచ్చే జనసమూహాన్ని ఆసరాగా చేసుకుని జేబుదొంగలు కొంతమంది ఉంటారు వారి జాగ్రత్త కొరకు పోలీసు వారిని మఫ్టీలో పెట్టడం జరిగిందని ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని ఆయన స్పష్టం చేశారు.



## పల్నాడు చరిత్ర ఘనమైనది

### దేవాలయాల్లో పూజలు నిర్వహించిన A P N G O S సభ్యులు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 13 :---
కారంపూడి పల్నాడు చరిత్ర ఘనమైనదని APNGOS సభ్యులు అన్నారు. శుక్రవారం కారంపూడి లోని వీర్ల దేవాలయం వీర్ల అంకాలమ్మ తల్లి దేవాలయం,చెన్నకేశవ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చరిత్ర ను భావితరాలకు అందించే విధంగా పల్నాటి ప్రాంతవాసులు కృషి చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం కారంపూడి లో జరిగే పల్నాటి వీరారాధన ఉత్సవాలు దేశ చరిత్ర నిలిచిపోయాయని వారు అన్నారు.పల్నాటి చరిత్ర గురించి ఆయా దేవాలయాల అర్చకులను అడిగి తెలుసుకున్నారు.కారంపూడి లో ఉన్న పురాతనమైన చిహ్నాలను వాటి చరిత్ర తెలుసుకున్నారు. ఆనాడు బ్రహ్మనాయుడు నాయకురాలు నాగమ్మ, కన్నమ్మ దాసు,వంటి మహనీయులు యుద్ధ భూములు పాల్గొనడం హర్షనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు గంటా శ్రీనివాసరావు పల్నాడు జిల్లా ఏపీఎన్జీవోస్ అధ్యక్షుడు రామకృష్ణ,గురజాల డివిజన్ అధ్యక్షుడు హనుమంతరావు, మహిళా విభాగం అధ్యక్షురాలు డి రమాదేవి భాయ్, కార్యవర్గ సభ్యులు ఏ వాసు, నాగరాజు, అంకమ్మరావు, వేముల శ్రీనివాసరావు, ఈ శ్రీనివాసరావు, డి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు





## చిలకలూరిపేటలో హోల్సేల్ అక్రమాలు

### తూనికల్లో 'కోత'.. సామాన్యుడికి తప్పని 'వేత'!

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 13:
చిలకలూరిపేట : పట్టణం చుట్టుపక్కల గ్రామాలకు ఒక ప్రధాన వాణిజ్య కేంద్రం. నిత్యం వేల సంఖ్యలో ప్రజలు ఇక్కడి హోల్సేల్ దుకాణాలపై ఆధారపడతారు. అయితే, నమ్మకంతో వచ్చే వినియోగదారులను కొందరు వ్యాపారులు నిలువునా ముంచుతున్నారు. తూనికలు, కొలతల్లో భారీగా వ్యత్యాసాలు చూపిస్తూ సామాన్యుడి శ్రమను దోచుకుంటున్నారు.



**తూనికల్లో మాయాజాలం : గొట్టిపాడుబాధితుడి**

తాజాగా చిలకలూరిపేట మండలం గొట్టిపాడు గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి ఎదురైన అనుభవం ఈ అక్రమాలకు అద్దం పడుతోంది. హోల్సేల్ దుకాణంలో నిత్యవసర సరుకులు కొనుగోలు చేసిన సదరు వ్యక్తికి, దుకాణదారుడి కాటాపై చూపిన బరువుకు బయట చూసిన బరువుకు పొంతన లేకపోవడంతో మోసం వెలుగుచూసింది. దుకాణంలో కొలత కిలో సరుకుగా విక్రయం. బయట పరీక్షించినప్పుడు: కేవలం 920 గ్రాములు. ముద్ర కాటాలో తనిఖీ సుమారు 80 నుండి 100 గ్రాముల వరకు తక్కువగా రావడం గమనార్హం.

**నిలువు దోపిడీకిలోకు వంద గ్రాముల కోత!**

ఒక్కో వ్యక్తి వద్ద కిలోకు 100 గ్రాముల చొప్పున తగ్గిస్తే, 5 కిలోలు కొనే వ్యక్తి ఒక కిలో సరుకును నష్టపోతున్నాడు. రోజుకు వేల సంఖ్యలో వచ్చే వినియోగదారుల నుండి ఈ రకంగా లెక్కగడితే, వ్యాపారులు అక్రమ మార్గంలో సంపాదిస్తున్న లాభం అక్షరాలా లక్షల్లో ఉంటుంది. "లాభసాటి భైరవుల" తీరుతో పల్లె ప్రజలు విలవిలలాడుతున్నారు.

**అధికారుల తీరుపై విమర్శలు తూతూమంత్రంగా తనిఖీలు?**

వినియోగదారులను కాపాడాల్సిన తూనికలు, కొలతల శాఖఅధికారులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. నామమాత్రపు దాడులు ఏదో ఒకరోజు పట్టణానికి వచ్చి, తూతూమంత్రంగా తనిఖీలు చేసి వెళు న్నారనిప్రజలువాపోతున్నారు. మామూళ్ల మత్తు పెద్ద హోల్సేల్ వ్యాపారుల వద్దకు వెళ్లకుండా, కేవలం చిన్న చిన్న బడ్డీ కొట్టులను టార్గెట్ చేసి కేసులు రాస్తున్నారని, పెద్దల వద్ద 'మామూళ్లు' అందుకొని మౌనం వహిస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. డిజిటల్ కాటాలను ఎప్పటికప్పుడు రీ-వెరిఫికేషన్ చేయించడంలో అధికారులు విఫలమవుతున్నారు.

**ప్రజల డిమాండ్ పారదర్శకత కావాలి**

హోల్సేల్ దుకాణాల వద్ద తూనికల శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించాలని బాధితులు కోరుతున్నారు. ప్రతి దుకాణం వద్ద వినియోగదారుల ఫిర్యాదు కోసం టోల్ ఫ్రీ నంబరు లేదా అధికారుల ఫోన్ నంబర్లు ప్రదర్శించాలని, మోసాలకు పాల్పడే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 13:
జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రంస్థానిక జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేకంగా రూపొందించిన "బాలల సంపూర్ణ ఆరోగ్య రక్ష" వాహనాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, ఐ.ఏ.ఎస్. జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ,జిల్లాలో ఉన్న ప్రతి చిన్నారి ఆరోగ్యంగా ఉండేలా వైద్య అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. బాలల ఆరోగ్యం రాష్ట్ర భవిష్యత్తుకు పునాదని తెలిపారు. గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లోని చిన్నారులకు

రక్తహీనత, పోషకాహార లోపం, కంటి మరియు దంత సంబంధిత సమస్యలను గుర్తించడం, అవసరమైన మందులు మరియు సలహాలు అందించడం సమయానుకూల వైద్య సేవలు అందించేందుకు ఈ ఆరోగ్య రక్ష వాహనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రత్యేక వైద్య సిబ్బంది, నర్సులు, ఆరోగ్య కార్యకర్తలు ఈ వాహనంతో కలిసి సేవలు అందిస్తారని, బాలల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు కూడా పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ ఎస్.విజయమ్మ వైద్య అధికారులు తదితరులు ఉన్నారు



02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ. వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలం

**- కెయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష**

**- ఉత్సహంగా ఫార్మసీ ఫ్రెషర్స్ డే వేడుకలు**

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 13:
కృష్ణా విశ్వవిద్యాలయం: దేశ ఫార్మా రంగంలో ఉద్యోగ అవకాశాలు పుష్కలం గా ఉన్నాయని, ఫార్మసీ విద్యార్థులు విజయవంతంగా కోర్స్ పూర్తిచేసుకోవాలని కృష్ణా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. ఉష పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణా విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల లలో నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రజల ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుందని, ప్రజల యోగక్షేమాలు దృష్ట్యా ఫార్మా విద్యార్థుల బాధ్యతాయుతంగా వ్యవహరించవలసి వుంటుందన్నారు. ఇంజింజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్ లేని సమాజం ను ఊహించుకోవడం కూడా కష్టమేనన్నారు. ఫార్మసీ విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయ అధికారులు కృషిచేస్తున్నారన్నారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు అధ్యక్షోపన్యాసం చేస్తూ వైద్యుడు కంటే ఫార్మాసిస్ట్ బాధ్యత ఎక్కువ గా ఉంటుందని చెప్పారు. వైద్యుడు నిర్లక్ష్యం గా ఉంటే ఒక ప్రాణం మాత్రమే పోతుందని, ఫార్మాసిస్ట్ బాధ్యతారాహిత్యం గా ఉంటే వందల ప్రాణాలు గాల్లో కలిసిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# టిట్కో గృహాలు సాధించుకునే వరకు ఐక్యంగా పోరాటం సాగిద్దాం

. సాధన సమితి లీగల్ అడ్వైజర్ నాగాంజనేయులు



రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13టిట్కో గృహాలను సాధించుకునే వరకు లబ్ధిదారులు ఐక్యంగా పోరాడాలని టిట్కో ఇళ్ళ సాధన సమితి లీగల్ అడ్వైజర్ పి. నాగాంజనేయులు పిలుపునిచ్చారు. రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని టిట్కో గృహాల నిర్మాణ పనులను సత్వరం పూర్తిచేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేస్తూ టిట్కో ఇళ్ళ సాధన సమితి ఆధ్వర్యంలో లబ్ధిదారులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగాంజనేయులు మాట్లాడుతూ పురపాలక సంఘ పరిధిలోని 28 వార్డుల్లో అర్హులైన పేదలకు గృహాలను నిర్మించి ఇచ్చేందుకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం టిట్కో గృహాలను అందించేందుకు లబ్ధిదారులను ఎంపిక చేయటం జరిగిందన్నారు. ఎంపికైన లబ్ధిదారులు తమ వాటాదనం చెల్లించాలని అధికారులు ఆదేశాల మేరకు వేలాది రూపాయలు అప్పులు చేసి ప్రభుత్వానికి చెల్లించడం జరిగిందన్నారు. సొంత ఇంటి కల నెరవేరుతుందని ఆశించిన ప్రతిదారులకు నేటి వరకు గృహాలు పంపిణీ చేయకపోవడంతో నిరాశ చెందుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టిట్కో గృహాలను సాధించుకునే వరకు లబ్ధిదారులు సంఘటితంగా వివిధ రూపాల్లో పోరాటాలు నిర్వహించాలని నాగాంజనేయులు పిలుపునిచ్చారు. సాధన కమిటీ గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ మాట్లాడుతూ సుమారు 13 ఎకరాల్లో చేపట్టిన గృహ నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఎనిమిదేళ్లుగా లబ్ధిదారులు అద్దె ఇళ్లల్లో నివాసాలు ఉంటూ అనేక అకచోట్లు పడుతున్నారని ఆవేదన చేశారు. గృహాలు పొందలేక అటు చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సతమవుతున్న తమకు బ్యాంకు అధికారులు గృహాలపై గత వైసిపి ప్రభుత్వం తీసుకున్న అప్పు చెల్లించాలంటూ నోటీసులు పంపుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. లబ్ధిదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే గృహ నిర్మాణ పనులను పూర్తిచేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని బాలాజీ కోరారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ సాంబశివరావును కలసి లబ్ధిదారులకు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాధన సమితి కార్యదర్శి జానం మురళీకృష్ణ, మధుసూదన శర్మ, కే.సుబ్బారావు, దుర్గ, సుమతి, పద్మావతి, రాజ్యలక్ష్మి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# కొత్త బండి ఇచ్చి నష్ట పరిహారం చెల్లించాలి

- జిల్లా వినియోగదారుల కమిషన్ తీర్పు....

మచిలీపట్నం, (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13

కృష్ణాజిల్లా వాస్తవ్యులైన బత్తుల హరినాథ్ మచిలీపట్నం జిల్లా పరిషత్ ఎదురుగా గల కాసా మోటార్స్ మచిలీపట్నం బ్రాంచ్ యందు 03.07.2024 న టీ. వి. ఎస్. ఐ క్యూబ్ ఎలక్ట్రిక్ బైక్ ను ను 1,63,000 చెల్లించి కొనుగోలు చేశారు. ఇంటికి వచ్చి బండికి ఛార్జింగ్ పెట్టగా అది ఛార్జింగ్ అవ్వడంవలేదు. వెంటనే షోరూం కి వెళ్లగా చెక్ చేసి బండికి ప్రాబ్లం ఉంది అని 3 రోజులకు అప్పచెప్పారు.

అయినప్పటికీ బండి ఛార్జింగ్ అవ్వకపోవడం తో తిరిగి షోరూం కే అప్పచెప్పారు,

ఎన్ని రోజులు అవుతున్న బండి సమస్య తిరకపోవడం తో

మచిలీపట్టణం వినియోగదారుల కమిషన్ ను ఆశ్రయించారు.

జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షులు చింతలపూడి కిషోర్ కుమార్ మరియు మహిళా సభ్యురాలు శ్రీలక్ష్మి రాయల కేసు పూర్వాపరాలు పరిశీలించి క్రింది విధముగా తీర్పు ఇచ్చారు.

రిపేర్ బండి కి బదులు వినియోగదారుడికి కొత్త బండి ఇవ్వాలని లేదా బండి ఖరీదు 1,63,000 బండి కొనుగోలు తేదీ నుండి 9% వడ్డీ తో చెల్లించాలని మరియు మానసిక వేదనకు గాను 25,000 లు మరియు ఖర్చుల నిమిత్తం 10,000 లు షోరూం వారు ఫిర్యాదు దారునకు చెల్లించాలని తీర్పు ఇవ్వడం జరిగింది. ఈ తీర్పును 30 రోజులలోగా అమలుచేయాలని చెప్పడం జరిగింది. వినియోగదారుడు తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, మద్దాల సువర్ణ రాజు కేసు వాదించారు.

# ఈనెల 18న తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం: తూనుగుంట్ల సాయిబాబా.

బాపట్ల జిల్లా రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:136మండల కేంద్రమైన భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ కూటమి పార్టీ నాయకుల విస్తృతస్థాయి సమావేశం ఈనెల 18వ తేదీ జరుగునున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూము గుంట్ల సాయిబాబా గురువారం తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ బుధవారం సాయంత్రం గం.6.00లకు శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ప్రాంగణం నందు తెలుగుదేశం పార్టీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తల, అభిమానుల విస్తృత స్థాయి సమావేశము జరుగనున్న రని తెలిపారు.ఈ సమావేశమునకు తెలుగుదేశం పార్టీ, జనసేన,బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు విధిగా ప్రతి ఒక్కరు హాజరు కావలసినదిగా సాయిబాబా విజ్ఞప్తి చేశారు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశము నందు భట్టిప్రోలు గ్రామములో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను గ్రామ పంచాయతీ విషయాలను కార్యకర్తలకు వివరించుట జరుగుతుందన్నారు. గ్రామములోని సమస్యలు, కార్యకర్తలకు సంబందించిన సమస్యలు అడిగి, తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయుట జరుగుతుందని,ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

# రబీ సీజనుకు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉంది

-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

బాపట్ల జిల్లా ఇన్చార్జి రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13



రబీ సీజను కు సరిపడా యూరియా జిల్లాలో రైతులకు అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి నేటి నుండి రాబోయే 21 రోజుల కు జిల్లా రైతులకు సరిపడా 8017 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవ్వరూ కూడా ఆందోళన చెందవలసిన పని లేదన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1400 మెట్రిక్ టన్నులు రైతు సేవ కేంద్రాలలో 1182 మెట్రిక్ టన్నులు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 169 మెట్రిక్ టన్నులు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2053 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 2950 మెట్రిక్ టన్నులు. టోకు వ్యాపారుల దగ్గర 261 మెట్రిక్ టన్నులు గోదాములలో 2 మెట్రిక్ టన్నులు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉంచడం జరిగిందని, 45 కిలోల యూరియా బస్తా కు ప్రభుత్వం నిర్ణయించిన ధర రూ.266.50.మాత్రమేనని,ఎవ్వరైనా ఎక్కువ ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

# ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయానికి కంప్యూటర్ టేబుల్స్ బహుకరించిన తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము

రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13

పల్లపట్ల ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయానికి రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము కంప్యూటర్ టేబుల్స్‌ను బహుకరించారు. కార్యాలయ నిర్వహణలో సౌకర్యాలు మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ టేబుల్స్ అందజేసినట్లు కొలసాని రాము తెలిపారు. ఈ సందర్భంగా సీడీపీఓ ఎం.అనసూయ మాట్లాడుతూ కార్యాలయ పనితీరు మెరుగుపడేందుకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ స్వప్న , టీడీపీ నాయకులు నల్లపాటి ఎల్లయ్య, పులగం దుర్గ , ఐసీడీఎస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# టిడిపి రేపల్లె కార్యాలయంలో ప్రజా దర్బార్

రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13



ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ప్రజా దర్బార్ ఏర్పాటు చేసినట్లు మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు శివప్రసాద్ తెలిపారు టిడిపి రేపల్లె కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లు శివప్రసాద్ పాల్గొని ప్రజల నుంచి వినదల స్వీకరించారు ప్రజలు ఇచ్చిన అర్జీలను మంత్రి సత్య ప్రసాద్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కృష్ణ పశ్చిమ డెల్టా సాగునీటి సంఘాల చైర్మన్ పి మురళీధర్ రావు టిడిపి నాయకులు సూర్యరాజు జీవి నాగేశ్వరరావు ధర్మతేజ సాయికుమార్ రవిశంకర్ శివ సుబ్రహ్మణ్యం సాయి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# వడ్డీ వారి పాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఫైల్స్ వితరణ

రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13

శ్రీమతి సావిత్రి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వడ్డివారి పాలెంలో భారత్ రాష్ట్రీయ సేవా ఫోరం, రేపల్లె ఆధ్వర్యంలో పదవ తరగతి బాల బాలికలకు నయాగరా ఫైల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కోఆర్డినేటర్ సిహెచ్ రవికిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యాబోధన జరుగుతుందని,ప్రభుత్వం అన్ని సౌకర్యాలను విద్యార్థులకు అందిస్తుందని, వారికి తగిన ప్రోత్సాహం సమాజం నుంచి అందజేయడం ఒక సామాజిక బాధ్యతగా ఫైళ్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ఇన్చార్జి ప్రధానోపాధ్యాయిని లి జి లక్ష్మిలి అధ్యక్షత వహించారు.విద్యార్థులకు ఫైళ్ళ వితరణ పట్ల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు తులం రమణ అభినందించారు.

# మద్యానికి బానిసై అనారోగ్యంతో

# మృతి చెందిన తెలుగు శివ



గూడూరు (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13

గూడూరు పట్టణంలోని తెలుగు వీధికి చెందిన తెలుగు శివ (32)మద్యానికి బానిసై అనారోగ్యంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది.. మృతులు తెలుగు శివకు. భార్య మమత.. కూతురు. గీత. 7.కుమారుడు. రిషితు.3. సంతానం ఉన్నారు. మద్యానికి బానిస కావడం వలన అనారోగ్యం కారణంగా. మరణించడం జరిగింది. వారి కుటుంబానికి. ప్రభుత్వం తగు సహాయం చేయాలని తెలుగు వీధి ప్రజ లు కుటుంబ సభ్యులు. కోరుచున్నారు. అలాగే ఈ విషయాన్ని కలెక్టర్ గారి దృష్టికి తెలియజేయాలని.. తెలుగు కొండలయ్య. తెలుగు గంగాధర్. తెలుగు మద్దిలేటి. రాముడు. రేవుల వెంకటేష్. కృష్ణ. మద్దిలేటి రంగడు. కోరడమైనది. మృతుడు శివ తల్లిదండ్రులు .ఉమాపతి. మద్దమ్మ. ప్రభుత్వం నకిలీ మద్యాన్ని అరికట్టాలని అరికట్టకపోతే ఇలాంటివి మరణాలు చాలా జరుగుతాయని పిల్లలు అనాధలవుతారు.

# సచివాలయ సిబ్బంది తప్పని సరిగా బయోమెట్రిక్ అటెండ్స్ వేయాలి

-ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో శుభ్రంగా ఉండాలి

-పౌర సేవల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలి.

-ప్రజా సానుకూలత వంద శాతం సాధించాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్,

రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13



సచివాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు చెరుకుపల్లి మండలం అరుంబాక గ్రామంలో ఉన్న సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ ముందుగా సచివాలయ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ అటెండ్స్ వేశారా లేదని పరిశీలించారు. బయోమెట్రిక్ అటెండెన్స్ విఆర్ఓ సుబ్బారావు వేయకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పంచాయతీ పరిధిలో రేషన్ షాపులు ఎన్ని ఉన్నాయి, రేషన్ పంపిణీలో 77% ఉంది ఏ కారణం చేత రేషన్ పంపిణీ వంద శాతం పూర్తి చేయలేకపోవడానికి కారణమేమని వి ఆర్ ఓ ను ప్రశ్నించారు. సచివాలయ సిబ్బందికి ప్రజా సానుకూలతపై పూర్తిగా అవగాహన లేదని ఆర్డీఓను తహశీల్దార్ ను కలెక్టర్ ప్రశ్నించారు.

# ఆడబిడ్డ నిధి అందని ద్రాక్షేనా????

-ఎన్నికల హామీపై మహిళలు ఎదురుచూపులు...

రేపల్లె (పెన్ పవర్ ) ఫిబ్రవరి:13

అధికారంలోకి వస్తే ఆడబిడ్డలకు చేయూత ఇస్తామన్నారు సూపర్ సిక్స్ లో మహిళలకు భరోసా ఇచ్చేలా ఆడబిడ్డ నిధి కీలకమైనది అయితే ఏడాదిన్నరగా ఈ పథకం అమలుపై పాలకులు మేనమేషాలు వేస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ పథకం అమలు గురించి ఊసే లేకపోవడంపై మహిళల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతున్నది మహిళా సాధికారిక సాధించడానికి వీలుగా ప్రతి కుటుంబంలో 18 ఏళ్లు నుండి 5 9 సంవత్సరాల లోపు ఉన్న మహిళలకు ప్రతినెల ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చారు తిరుగులేని మెజార్టీతో పాలన పగ్గాలు చేపట్టిన కూటమినేతలు ఈ పథకం అమలుకు అయ్యే ఖర్చును చూసి పిల్లి మొగ్గలు వేస్తున్నారన్న.. విమర్శలు వస్తున్నాయి గత వైసిపి ప్రభుత్వం వైయస్సార్ చేయూత పథకం పేరుతో డ్వాక్రా సంఘాల్లోని 40 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న మహిళలకు ఏటా 18,750 రూపాయలు చొప్పున నాలుగు విడతలలో 75 వేల రూపాయలు అందించే కార్యక్రమాన్ని చేపట్టింది దీనిని మించిన స్థాయిలో కూటమి పార్టీలు సూపర్ సిక్స్ లో ఆడబిడ్డ నిధి ఇస్తామని హామీ ఇచ్చారు 18 ఏళ్ల ప్రతి మహిళ ఈ పథకం పరిధిలోకి వచ్చే వీలు ఉండటంతో గతంలో చేయూత లబ్ధిదారుల కంటే వీరి సంఖ్య ఇంకో మూడు రెట్లు అధికంగా ఉంటుంది గుంటూరు బాపట్ల పలనాడు జిల్లాల్లో 70 వేల డ్వాక్రా గ్రూపులు ఏడు లక్షల మంది సభ్యులు ఉన్నారు వీరందరూ దాదాపు 18 ఏళ్లు పైబడిన వారే వీరితోపాటు మరింతమంది ఈ పథకం పరిధిలోకి వస్తారు మొత్తంగా చూస్తే 10 లక్షల మంది లబ్ధిదారులు ఉండే అవకాశం ఉందని సమాచారం వీరందరికీ నెలకు 1500 రూపాయలు చొప్పున ఇవ్వాలంటే నెలకు 150 కోట్ల రూపాయలు పైగా ఖర్చు చేయాల్సి వస్తుంది దీని పథకం అమలు చేయడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు తెలుస్తుందని మహిళలు ఆరోపిస్తున్నారు

# నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్

**నెల్లూరు, ఫిబ్రవరి 13,పెన్ పవర్ :** నెల్లూరు జిల్లా దగదర్తిలో కొత్తగా ఎయిర్‌పోర్ట్ ప్లాన్ చేశారు.ఇప్పటికే భూ సేకరణ చేసిన అధికారులు.. తదుపరి కార్యాచరణకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ఎయిర్‌పోర్ట్ అథారిటీ రంగంలోకి దిగింది. దగదర్తి విమానాశ్రయ భూముల్లో డ్రోన్ సాయంతో ఓఎల్ఎస్ సర్వే చేసింది. ఈ మేరకు ఈ సర్వే రిపోర్ట్ పరిశీలించిన తర్వాత పూర్తి స్థాయిలో క్లారిటీ వస్తుంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త ఎయిర్‌పోర్టులపై ఫోకస్ పెట్టింది.. కేంద్రం సాయంతో ఈ పనుల్ని వేగవంతం చేసింది. తాజాగా నెల్లూరు జిల్లా దగదర్తి ఎయిర్‌పోర్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ విమానాశ్రయానికి సంబంధించిన భూముల్లో ఓఎల్ఎస్ సర్వే చేసింది.. ఈ భూముల్ని డ్రోన్ ద్వారా పరిశీలించారు. ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ దగదర్తి విమానాశ్రయానికి సంబంధించి.. గతేడాది ఫిబ్రవరిలో భూముల్ని పరిశీలించింది. అయితే ఈ భూములకు సంబంధించి కొన్ని ఇబ్బందుల్ని ఆ టీమ్ గుర్తించింది. అప్పుడే ఆబ్‌స్టికల్ లిమిటేషన్ సర్ఫేసెస్ సర్వే (ఓఎల్ఎస్) చేస్తామని తెలిపింది.. ఆ తర్వాత ఓ రిపోర్ట్ ఇస్తామని చెప్పింది. ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి వచ్చిన ఆదేశాలతో డ్రోన్ సర్వే చేస్తున్నట్లు

తెలుస్తోంది. ఈ టీమ్‌కు స్థానికంగా ఉండే అధికారులు అవసరమైన సాయం చేస్తున్నారు.ఈ ఓఎల్ఎస్ సర్వేలో భాగంగా విమానాశ్రయాలు, వాటి పరిసర ప్రాంతాలను పరిశీలిస్తారు. అసలు ఆ ప్రాంతం విమానాల రాకపోకోలకు సురక్షితమేనా, కాదా క్లారిటీకి వస్తారు. ఈ సర్వే తర్వాత.. విమానాశ్రయం భూముల్లో గుర్తించిన అంశాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులు ఓ నిర్ణయం తీసుకుంటారు. గతంలో ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ భూముల్ని పరిశీలించడానికి వచ్చిన సమయంలో.. ప్రధానంగా మూడు అంశాలను గుర్తించినట్లు తెలుస్తోంది.దగదర్తి విమానాశ్రయం ప్రతిపాదించిన ప్రాంతంలో పడమర వైపు కొండ ప్రాంతం ఉంది. అంతేకాదు ఉత్తరం వైపున ఉన్న చెరువుతో పాటుగా భూముల్లోని దగదర్తి- ముంగమూరు కాలువలు ఉన్నట్లు గుర్తించారు. ఈ మూడు అంశాలు అడ్డంకిగా

మారుతుందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ మూడు అంశాలను పరిగణలోకి తీసుకుని.. ప్రస్తుతం సర్వే చేస్తున్న ఎయిర్‌పోర్ట్ అథారిటీ టీమ్ ఈ మూడు అంశాలను గుర్తించనుంది. అనంతరం ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులకు ఓ రిపోర్ట్ అందజేయనున్నారు.ఈ మూడు సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఓ నిర్ణయానికి వస్తారు. దగదర్తి ఎయిర్‌పోర్ట్ ను ఎన్నో ఏళ్ల క్రితమే ప్రతిపాదించారు.. కానీ ఆ దిశగా అడుగులుపడలేదు. కూటమి ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఎయిర్‌పోర్ట్‌ల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.. దగదర్తి ఎయిర్‌పోర్ట్ కోసం కూడా ప్రయత్నాలు చేసింది. ఈ మేరకు ఆ కసరత్తు కొనసాగుతోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## విజయనగరానికి పూర్వ వైభవం

**విజయనగరం.ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఉత్తరాంధ్ర ముఖచిత్రం వేగంగా మారుతోంది. విశాఖపట్నం ఐటీ , పారిశ్రామిక కేంద్రంగా విస్తరిస్తుండగా, దానికి ఆనుకుని ఉన్న విజయనగరం జిల్లా ఇప్పుడు రియల్ ఎస్టేట్ రంగంలో రెండో హాట్‌స్పాట్ గా అవతరించింది. ముఖ్యంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ నిర్మాణ పనులు 90 శాతానికి పైగా పూర్తి కావడమే కాకుండా, 2026 జూన్ నాటికి కమర్షియల్ ఆపరేషన్స్ ప్రారంభం కానుండటంతో ఇక్కడి భూముల ధరలకు రెక్కలొచ్చాయి.వలం పెట్టుబడిదారులే కాకుండా, విశాఖలో ఇళ్లు కొనలేని మధ్యతరగతి ప్రజలు కూడా విజయనగరం వైపు మొగ్గు చూపుతున్నారు. విజయనగరం విశాఖపట్నం మధ్య ఉన్న అనుసంధానత ఈ బూమ్‌కు ప్రధాన కారణం. విశాఖలోని మధురవాడ ఐటీ సెజ్ నుంచి విజయనగరం కేవలం 40 కిలోమీటర్ల దూరంలోనే ఉండటం, విశాఖ-రాయ్‌పూర్ జాతీయ రహదారి విస్తరణ పనులు వేగవంతం కావడంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గింది.గంకలాం, నెల్లిమర్ల, చొట్టవలస వంటి ప్రాంతాల్లో పెద్ద ఎత్తున గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్లు వెలుస్తున్నాయి. విశాఖ నగర శివార్లలో గజం ధర రూ. 30,000 దాటగా, విజయనగరం పరిసరాల్లో ఇప్పటికీ రూ. 10,000 నుండి రూ. 15,000 మధ్య లభిస్తుండటం కొనుగోలుదారులను ఆకర్షిస్తోంది. మౌలిక సదుపాయాల పరంగా కూడా జిల్లా వేగంగా అభివృద్ధి చెందుతోంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌కు అనుబంధంగా ఏవియేషన్ సిటీ, లాజిస్టిక్స్ హబ్‌లు ఏర్పాటు కానుండటం వల్ల రాబోయే రోజుల్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.బీచ్ కారిడార్ రోడ్డు నిర్మాణం పూర్తయితే విజయనగరం నుండి విశాఖకు తీరం వెంబడి ప్రయాణం మరింత సులభతరం కానుంది. భవిష్యత్తులో ఈ రెండు నగరాలు జంట నగరాలుగా మారే అవకాశం ఉందన్న అంచనాలు రియల్ ఎస్టేట్ వ్యాపారానికి మరింత ఊతాన్నిస్తున్నాయి.

## మారకపోతే... వేటే


**విజయవాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** టీడీపీ ఎమ్మెల్యేకు పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. ఏపీ అసెంబ్లీ లాబీల్లో ఇద్దరు నేతలు మాట్లాడుకున్నారు.. ఇకపై పద్ధతి మార్చుకోవాలని పల్లా ఎమ్మెల్యేకు చెప్పారు. కొంతకాలంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతలపై ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఎన్నికల్లో టికెట్ కోసం డబ్బులు వసూలు చేశారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. అలాగే వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. ఈ క్రమంలో టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యే తీరుపై ఆగ్రహంగా ఉంది.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో, ముఖ్యంగా తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్‌గా మారింది. అమరావతి ఉద్యమ నేతగా గుర్తింపు పొంది, చంద్రబాబు నాయుడు నమ్మకంతో టికెట్ ఇచ్చి గెలిపించిన కొలికపూడి.. ప్రస్తుతం అదే పార్టీకి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా యుద్ధం ప్రకటిస్తున్నారా అన్న అనుమానాలు బలపడుతున్నాయి. కొలికపూడి శ్రీనివాసరావు గత కొంతకాలంగా తన అసంతృప్తిని నేరుగా కాకుండా వాట్సాప్ స్టేటస్‌ల ద్వారా వ్యక్తం చేస్తున్నారు. ఆయన పెట్టిన ఓ స్టేటస్ కూటమి ప్రభుత్వంలో కలకలం రేపింది. 3 వారాల పాటు 35 గ్రామాల్లో 480 కుటుంబాలతో ఆత్మీయ సంభాషణ జరిపాను.. రోడ్లు లేని పల్లెలు, ఉద్యోగాలు రాని పిల్లలు.. పల్లె కన్నీరు పెడుతోంది అనే అర్థం వచ్చేలా ఆయన పోస్ట్ చేయడం, పరోక్షంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపడమేనని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. సొంత పార్టీ ఎమ్మెల్యే అయి ఉండి, విపక్ష వైసీపీ విమర్శించే తీరులోనే ఆయన పోస్టులు ఉండటం పార్టీ శ్రేణులను విస్మయానికి గురిచేస్తోంది.కేవలం ప్రభుత్వంపైనే కాకుండా, పార్టీలోని కీలక నేతలను కూడా ఆయన టార్గెట్ చేస్తున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తన వద్ద టికెట్ కోసం రూ. 5 కోట్లు డిమాండ్ చేశారని, ఇప్పటికే కొంత మొత్తం చెల్లించానని సంచలన ఆరోపణలు చేశారు. అంతేకాకుండా, నియోజకవర్గంలో మండల అధ్యక్షుల ఎంపికలో తన ప్రమేయం లేదని, పేకాట క్లబ్‌లు నడిపేవారికి పదవులు ఇస్తున్నారంటూ బహిరంగంగానే విమర్శలు గుప్పించారు. ఈ పరిణామాలు టీడీపీ హైకమాండ్‌కు పెద్ద తలనొప్పిగా మారాయి.కొలికపూడి వైఖరి చూస్తుంటే ఆయన వైసీపీ వైపు అడుగులు వేస్తున్నారా అనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఎంపీ కేశినేని చిన్ని కూడా కొలికపూడిని వైసీపీ కోవర్టు గా అభివర్ణించడం ఈ అనుమానాలకు బలం చేకూర్చింది. గతంలో వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో ఆయన భేటీ అవ్వడం, వైసీపీ సర్పంచ్‌లకు ప్రాధాన్యత ఇస్తున్నారనే ఆరోపణలు రావడంతో.. ఆయన త్వరలోనే కండువా మార్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.ఇప్పటికే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఆయనకు నోటీసులు ఇచ్చి వివరణ కోరింది. చంద్రబాబు నాయుడు కూడా గతంలో ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. అయితే, కొలికపూడి మాత్రం తన తీరు మార్చుకోకపోగా, మరింత దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఒకవేళ పార్టీ తనపై చర్యలు తీసుకుంటే, అది తనకు రాజకీయంగా మైలేజ్ ఇస్తుందని, సానుభూతి పొందే అవకాశం ఉంటుందని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన తన నియోజకవర్గంలో సొంతంగా కార్యక్రమాలు చేసుకుంటూ, పార్టీ యంత్రాంగాన్ని పక్కన పెట్టేశారు. అలాగే టీడీపీ నుంచి కూడా ఆయనకు పిలుపులు రావడం లేదు. అమరావతి ఉద్యమంతో కొలికపూడి శ్రీనివాసరావు మంచి పేరు తెచ్చుకున్నారు. ఈ క్రమంలో 2024 ఎన్నికల్లో టీడీపీ తిరువూరు టికెట్ ఇచ్చింది.. ఆయన విజయం సాధించారు. ఆ తర్వాత నుంచి ఆయన వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడంతో అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఒకసారి అధిష్టానం పిలిచి మాట్లాడింది.. అయినా సరే ఆయన మాత్రం వెనక్కు తగ్గలేదు. ఆయన తీరు మార్చుకోకుండా సొంత పార్టీ నేతలపై వాట్సాప్ స్టేటస్‌లు పెట్టారు. అలాగే గతేడాది కొలికపూడి మాజీ మంత్రి పెద్దిరెడ్డిని ఎయిర్‌పోర్టులో కలవడంపై కూడా దుమారం రేగింది. అయితే ఈ ఎపిసోడ్‌పై అధిష్టానం ఆరా తీసింది. అయితే ఎయిర్‌పోర్ట్‌లో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎదురయ్యారని.. మర్యాదపూర్వకంగా పలకరించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. దీని వెనుక ఎలాంటి రాజకీయ ప్రాధాన్యం లేదని క్లారిటీ ఇచ్చారు. ఇలా ఎమ్మెల్యే శ్రీనివాసరావు వరుస వివాదాలతో అధిష్టానం సీరియస్‌గా తీసుకుంది.. అందుకే పల్లా శ్రీనివాస్ కొలికపూడిని హెచ్చరించినట్లు తెలుస్తోంది. మరి ఇకపైనా ఆయన పద్ధతి మార్చుకుంటారో లేదో చూడాలి.

## బస్టాండ్ తరలింపుతో అవస్థలు

**ఒంగోలు, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** ఒంగోలు బస్టాండ్ తరలింపు ప్రతిపాద తెరపైకి వచ్చింది. నగరంలో ట్రాఫిక్ సమ్యలు పెరగడంతో బస్టాండ్‌ను శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించారు. ఒంగోలు కార్పొరేషన్ సమావేశంలో ఎమ్మెల్యే ఈ అంశాన్ని ప్రస్తావించారు. నగర శివారు ప్రాంతంలో బస్టాండ్‌ను ఏర్పాటు చేస్తే బావుంటుంది అన్నారు. అయితే ఒంగోలు శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ప్రజలు ఇబ్బందిపడతారని కొందరి వాదన. అయితే ప్రజల అభిప్రాయం తీసుకున్న తర్వాతే నిర్ణయం ఉంటుందంటున్నారు.ప్రకాశం జిల్లా ఒంగోలులో ట్రాఫిక్ రద్దీ పెరిగింది.. దీంతో రోడ్లను విస్తరించాలని నిర్ణయించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ కసరత్తు మొదలైంది. ట్రంక్ రోడ్డు విస్తరణ కోసం అధికారులు భవనాల యజమానులకు నోటీసులు కూడా జారీ చేశారు.. మరికొన్ని రోడ్లను కూడా త్వరలోనే విస్తరించేలా ప్లాన్ చేస్తున్నారు. అయితే ఒంగోలులో బస్టాండ్ సెంటర్‌తో పాటుగా మరికొన్ని చోట్ల ట్రాఫిక్ పెరిగింది. ఆర్టీసీ బస్టాండ్ నగరం నడిబొడ్డున ఉండటం, బస్సుల రాక పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్టాండ్‌ను తరలించాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. బస్టాండ్‌ను నగర శివారు ప్రాంతానికి తరలించాలని ప్రతిపాదించగా.. కొందరు మాత్రం ప్రస్తుతం అందరికి అందుబాటులో ఉన్న చోట నుంచి ఊరి చివరకు తరలిస్తే ఇబ్బందులు ఎదురవుతాయంటున్నారు. నగర శివారు ప్రాంతం కాకుండా ప్రత్యామ్నాయాలను చూడాలని కోరుతున్నారు.

# ఉదయం సీబీఎస్... రాత్రి లోకేష్.. ఎమ్మెల్యేలతో వరుస భేటీలు

**విజయవాడ, ఫిబ్రవరి 13, పెన్ పవర్:** పవర్‌లోకి వచ్చి ఆల్రెడీ ఇరవై నెలలు అవుతుంది. ఇప్పటిదాకా అభివృద్ధి, సంక్షేమంపైనే ఫుల్ ఫోకస్ నడిచింది. త్వరలోనే స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎలక్షన్స్ రాబోతున్నాయ్. ఇప్పుడు పార్టీపై కాన్సన్‌ట్రేషన్ షిఫ్ట్ చేశారు సీఎం చంద్రబాబు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలే అపాయింట్‌మెంట్ కోరి తమను కలవాలనుకునే బదులు.. చంద్రబాబే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్సీలతో భేటీ అవుతున్నారు. ప్రజల్లో ప్రభుత్వంపై ఎలాంటి ఒపీనియన్ ఉంది.? స్థానికంగా ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలు అమలు చేశారా.? మీకేం కావాలి.? పార్టీ పరంగా ఏం చేయాలి.? ప్రభుత్వ పరంగా చేసి పెట్టాల్సిన పనులు ఏంటి.? మీ వ్యక్తిగత సమస్యలు ఏమైనా ఉన్నాయా.? అంటూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ముఖాముఖి నిర్వహిస్తున్నారు. సమస్యలు చెప్పుకునేందుకు..తప్పులు సరిదిద్దుకునేందుకు అవకాశం ఇవ్వలేదనే విమర్శలు రాకుండా ముందు జాగ్రత్తలు తీసుకునే పనిలో పడ్డారట. అసలే అసెంబ్లీ బడ్జెట్ సెషన్ నడుస్తుంది.ఎమ్మెల్యేలంతా 9 గంటల వరకు సభలో ఉండాలని ఇప్పటికే బాబు ఆదేశించారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా బడ్జెట్ సమావేశాలు అయిపోయే వరకు విజయవాడలోనే ఉండే అవకాశం ఉంది. దీంతో ఇదే సమయంలో పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో వరుసగా భేటీ అవుతూ..ఎక్కడికక్కడ సమస్యలకు చెక్ పెట్టి.. అంతా సెట్ చేసే ప్లాన్ చేస్తున్నారట.అటు మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రతిరోజూ ఏడుగురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో డిన్నర్ మీట్ అవుతున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు పూర్తయ్యే వరకూ ఈ భేటీలు జరగనున్నాయి. రోజూ ఒక్కో జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, వారి కుటుంబసభ్యులతో నారా లోకేశ్ డిన్నర్ భేటీలు కంటిన్యూ కాబోతున్నాయి. నారా లోకేష్‌తో జరిగే ఈ డిన్నర్ మీట్‌లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటుగా వారి కుటుంబసభ్యులు కూడా హాజరవుతున్నారుఈ విందు సమావేశాల్లో నియోజకవర్గాల్లోని సమస్యలపై చర్చించడంతో పాటు..ఎమ్మెల్యేలతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తుందని నారా లోకేశ్ భావిస్తున్నారు. ఇలా అటు సీఎం చంద్రబాబు ప్రజాప్రతినిధులకు డైరెక్షన్స్ ఇస్తూ..ఫ్యూచర్ పాలిటిక్స్‌పై దిశానిర్దేశం చేస్తున్నారట. లోకేశ్ అయితే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను బాండింగ్ పెంచుకునేలా..కమ్యూనికేషన్ గ్యాప్ రాకుండా చేస్తుంటే..ఎక్కడా అసంతృప్తులు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారట.ప్రభుత్వ హయాంలో సీఎం అపాయింట్మెంట్ దొరకడం లేదంటూ అధికార పార్టీ ఎమ్మెల్యేలు కూడా గగ్గోలు పెట్టినట్లు కథనాలొచ్చాయి. పైగా తమ హయాంలో సీఎంవో నడపాల్సినంత గొప్పగా నడపలేకపోయామని వైసీపీ నేతలే చెప్తుంటారు. కడుపు చించుకుంటే కాళ్ల మీద పడుతుందనే ఆవేదనతో కొంతమంది ఎమ్మెల్యేలు కక్కలేక, మింగలేక మిన్నకుండిపోయి ఎన్నికల తర్వాత బరస్ట్ అయిపోయారు.మరికొందరు అయితే ముందు నుంచే ఆఫ్ ది రికార్డ్‌లో తమ ఆగ్రహాన్ని, ఫ్రస్ట్రేషన్‌ను వెళ్లగక్కిన సందర్భాలున్నాయి. అయితే తమ పార్టీలో, ప్రభుత్వంలో పరిస్థితికి తావు లేకుండా అటు సీఎం



చంద్రబాబు, ఇటు మంత్రి లోకేశ్ సరికొత్త ఆలోచన చేశారని తెలుస్తోంది. తమ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో అయినా పూర్తిగా కొన్ని గంటలు వ్యక్తిగతంగా, మరికొంత సమయం వారి కుటుంబ సభ్యులతోనూ కలిసినట్లు ఉండటంతో పాటు.. వారి నియోజకవర్గాల్లో సమస్యలు, పార్టీ పరిస్థితి, ప్రజల అభిప్రాయాలను లోతుగా తెలుసుకునే అవకాశం ఉంటుందని భావిస్తున్నారట.ఈ అసెంబ్లీ సెషన్ పూర్తయ్యేలోపు డిన్నర్ విత్ లోకేశ్ కార్యక్రమం వైరల్‌గా మారే ఛాన్స్ ఉంది. అలా అని లోకేశ్ ప్రత్యేకత ఈ ఒక్క కార్యక్రమానికే పరిమితం కాదని..మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి "ఎక్స్" వేదికగా తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలపైనా వెంటనే స్పందిస్తున్నారని గుర్తు చేస్తున్నారు.ఎక్స్‌లో తన దృష్టికి వచ్చిన సమస్యను..తన ఆఫీస్ టీమ్‌కు అసైన్ చేస్తున్నారు.. వారు ఫాలో అప్ చేసి, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యను సాల్వ్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు డిన్నర్ మీట్‌తో నేరుగా సమావేశం అయి..గ్రూప్‌వార్..కమ్యూనికేషన్ గ్యాప్‌కు చెక్ పెట్టి..అక్కడక్కడ ఏమైనా అసంతృప్తులు, అలకలు ఉన్నా అంతా సెట్‌రైట్ చేసేందుకు ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తున్నట్లు తెలుగు తమ్ముళ్లు చర్చించుకుంటున్నారు.

**టార్గెట్ 2029**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూటమి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తెచ్చేందుకు కొత్త కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే నారా లోకేశ్ ప్రజా దర్బార్ ను ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి అనేక మంది ఈ ప్రజాదర్బార్ కు హాజరవుతూ వినతులను అందచేస్తున్నారు. వంద శాతం ఈ సమస్యలను పరిష్కరించకపోయినప్పటికీ దాదాపు ఎనభై శాతం సమస్యలు పరిష్కారమవుతున్నాయి. లోకేశ్ ప్రజాదర్బార్ కు వెళితే తమ సమస్యలను పరిష్కారం అవుతాయని భావించి అన్ని నియోజకవర్గాల నుంచి ఎక్కువ మంది ప్రజలు తండోపతండాలుగా వస్తున్నారు.ఇక తాజాగా నారా లోకేశ్ మరొక కొత్త సంప్రదాయానికి మంత్రి శ్రీకారం చుట్టారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలో ఎమ్మెల్యేల కుటుంబ సభ్యులతో సమావేశం కావాలని నిర్ణయించుకున్నారు. ఒక్కోరోజు ఒక్కో పార్లమెంటు నియోజకర్గ పరిధిలోని ఏడుగురు ఎమ్మెల్యేలకు కుటుంబ సమేతంగా నారా లోకేశ్ డిన్నర్ సమావేశాన్ని నిర్వహించనున్నారు.ఎమ్మెల్యేలతో పాటు వారి కుటుంబ సభ్యులను కలుసుకుని వారి సమస్యలను గురించి నారా లోకేశ్ తెలుసుకోనున్నారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా ఆయన చర్చించనున్నారు. ఈరోజు చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన టీడీపీ ఎమ్మెల్యేలతో సమావేశం కానున్నారు. వారి సమస్యలను వినడంతో పాటు వారితో ఫొటోలు దిగి వారితో కాసేపు గడపనున్నారు.ఇక కార్యకర్తల సమావేశాలను ఎప్పటికప్పుడు నిర్వహిస్తున్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉన్న టీడీపీ కార్యకర్తలను ప్రోత్సహిస్తూ వారికి గుర్తింపు ఇవ్వాలని నిర్ణయించారు. దీనివల్ల టీడీపీ సోషల్ మీడియా మరింత యాక్టివ్ అవుతుందనే ఈ నిర్ణయం తీసుకున్నారు. అధికారంలో లేనప్పుడు యాక్టివ్ గా సోషల్ మీడియాలో ఉండే కార్యకర్తలు అధికారంలోకి వచ్చిన తర్వాత పదవులు దక్కలేదని, మరికొన్ని కారణాలతో వారు యాక్టివ్ గా లేకపోవడాన్ని గుర్తించిన నారా లోకేశ్ వారిని మరింత యాక్టివేట్ చేసేందుకు ప్రోత్సాహకాలు అందించాలని నిర్ణయించినట్లు తెలిసింది. మొత్తం మీద బలగాన్ని మూడేళ్ల ముందు నుంచే ఎన్నికలకు నారా లోకేశ్ సిద్ధం చేస్తున్నారు. మరి యాక్టివ్ గా ఉండే కార్యకర్తలకు ఎలాంటి ప్రోత్సాహకాలు అందిస్తారన్నది చూడాలి.

# దువ్వాడకు లైన్ క్లియర్

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 13 పెన్ పవర్:** ఏపీ అసెంబ్లీ ఆవరణలో మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డిని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కలవడం చర్చనీయాంశం అవుతోంది. గతేడాది ఏప్రిల్‌లో దువ్వాడను వైసీపీ నుంచి సస్పెండ్ చేశారు. ఆ తర్వాత వైసీపీ పార్టీకి, మాజీ సీఎం జగన్‌కు దూరంగా ఉన్నారు దువ్వాడ. అసెంబ్లీ సమావేశాల స్టార్టింగ్ రోజు సభకు అటెండ్ అయి వాకౌట్ చేసి వస్తున్న జగన్‌ను సడెన్‌గా వెళ్లి కలిశారు దువ్వాడ శ్రీనివాస్. జగన్ కాళ్లకు దండం పెట్టారాయాన.ఏం చేద్దామనుకుంటున్నావ్ శ్రీనివాస్ అంటూ జగన్ పకలరించగా..ధర్మాన సోదరులు మీకు రాంగ్ ఫీడ్ బ్యాక్ ఇచ్చారని..ధర్మానతో ఉన్న అంశాలపై మాట్లాడాలని దువ్వాడ జగన్‌కు చెప్పినట్లు తెలుస్తోంది. దువ్వాడ శ్రీనివాస్‌కు జగన్ క్లాస్ పీకారని..కొంచెం పద్ధతి మార్చుకో అని చెప్పినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే జగనే పిలిచి..ఓ సారి వచ్చి కలవమంటే కలిశానని చెప్పుకుంటున్నారట దువ్వాడ. తాడేపల్లికి వచ్చి తనను కలవాలని దువ్వాడకు జగన్ చెప్పినట్లు ప్రచారం జరుగుతోంది.తన వాణి వినిపిస్తానని..త్వరలోనే జగన్‌ను కలుస్తానంటున్నారు దువ్వాడ. పైగా తిరుమల లడ్డూ వ్యవహారంలో భక్తుడి వైపు మాట్లాడతానని..మెడికల్ కాలేజీలని పీపీపీ విధానంలో చేపట్టాల్సిన అవసరం లేదని కూడా దువ్వాడ తన పాయింట్ వ్యూను వ్యక్తం చేస్తున్నారట. ధర్మాన, కింజరాపు సోదరులు సీట్ రాకుండా చేస్తే..వైసీపీ నుంచి జగన్ అవకాశం ఇవ్వకపోతే సొంతగా పోటీ చేసి తన బలం ఏంటో చూపించాలనే ఆలోచనలో దువ్వాడ ఉన్నట్లుగా ఇన్‌సైడ్ టాక్.వైసీపీ నుంచి సస్పెండ్ చేసినా, అధినేత జగన్ అంటే తనకు ఎంతో అభిమానమని ఎమ్మెల్సీ దువ్వాడ ఎప్పుడూ చెబుతుంటారు. అయితే పార్టీ నుంచి బయటకు పంపిన తర్వాత జగన్‌ను కలిసేందుకు ఆయనకు ఇంతవరకు అవకాశం దక్కలేదని చెబుతున్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ ఆ జిల్లాకు చెందిన వైసీపీ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్‌పై చేస్తున్న విమర్శలు వైసీపీని తీవ్ర ఇబ్బందికరంగా మారాయటపార్టీ సీనియర్లపై బహిరంగంగా విమర్శలు చేస్తున్న దువ్వాడ వ్యవహారం వైసీపీలో తీవ్ర చర్చే నడుస్తోందట. వైసీపీ నేతలైన ధర్మాన సోదరులను వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్సీ దువ్వాడ మళ్లీ పార్టీలోకి వచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం ఉంది. ఈ క్రమంలో పార్టీ అధినేత జగన్ ఆశీస్సుల కోసం ఎప్పటికప్పుడు ఆయనపై భక్తి ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. అయితే దువ్వాడ విషయంలో జగన్ సాఫ్ట్ కార్నర్‌తో ఉన్నట్లుగా ఓ చర్చ నడుస్తోంది.దువ్వాడ ఫ్యామిలీ ఇష్యూ ఆయన వ్యక్తిగతమని..శ్రీకాకుళం జిల్లా నేతలతో ఉన్న పేచీని సెట్ చేసుకుంటే ఆయనపై సస్పెన్షన్ ఎత్తివేయొచ్చన్న అంచనాలున్నాయి. అయితే ధర్మానతో ఉన్న విభేదాలను జగన్ దృష్టికి తీసుకెళ్లి..తన నిర్ణయమేంటో ప్రకటించాలన్న ఆలోచనలో దువ్వాడ ఉన్నారట. అయితే 2029 ఎన్నికల్లో టెక్కలి నుంచి తాను పోటీ చేస్తానని, ఒకవేళ వైసీపీ టికెట్ ఇవ్వకున్నా ఇండిపెండెంట్‌గా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుస్తానని ఆయన చెప్పినట్లు వార్తలు రావడం వైసీపీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.అయితే ధర్మాన బ్రదర్స్‌ను టార్గెట్ చేస్తూ..తన కళింగ సామాజికవర్గంలో పట్టు పెంచుకునేందుకు దువ్వాడ పెద్ద స్కెచ్చే వేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఆయన సిక్కోలు పాలిటిక్స్‌లో ఒంటరి అయిపోయారని అంటున్నారు.

# జడేజా కాదు.. రాజస్థాన్ రాయల్స్ కొత్త కెప్టెన్‌శ్రీగా అతడే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** రాజస్థాన్ రాయల్స్ జట్టు ఐపీఎల్‌లో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టింది. తమ కొత్త కెప్టెన్‌గా రియాన్ పరాగ్‌ను ప్రకటించింది. సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్‌కి మారిన తర్వాత జట్టు నాయకత్వంలో ఈ మేరకు మార్పులు చేసింది జట్టు యాజమాన్యం. 2019లో ఐపీఎల్ లో అరంగేట్రం చేసిన పరాగ్, గత ఏడు సీజన్లుగా రాజస్థాన్ రాయల్స్‌కే ఆడుతూ ఫ్రాంచైజీకి నమ్మకస్తుడిగా ఉన్నాడు. యువతకు ప్రాధాన్యం ఇస్తూ, తమ నిబద్ధతను టీం మేనేజ్‌మెంట్ ఈ నిర్ణయం తీసుకుంది. గత ఐపీఎల్ సీజన్‌లో సంజు శాంసన్ గాయపడిన సమయంలో రియాన్ పరాగ్ 8 మ్యాచ్‌లకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. 2 విజయాలు, 6 పరాజయాలు అతడి సారథ్యంలో ఉన్నాయి. పరాగ్ బ్యాటింగ్‌లో అద్భుతంగా రాణించాడు. ఆ మ్యాచ్‌ల్లో సగటు 38.57తో రాణించిన పరాగ్, కేకేఆర్ పై 95 పరుగులు సాధించాడు. ఇప్పటివరకు 84 ఐపీఎల్ మ్యాచ్‌లు ఆడిన రియాన్ 1,566 పరుగులు సాధించాడు. స్ట్రైక్‌రేట్ 141.84గా ఉంది. 2024 సీజన్ అతనికి బ్రేక్‌త్రూ అయ్యింది. ఆ ఏడాది 573 పరుగులు (స్ట్రైక్‌రేట్ 149.21) చేసి మిడిల్ ఆర్డర్ బ్యాటర్‌గా తన స్థానాన్ని మరింత బలపర్చుకున్నాడు. గత సీజన్‌లో స్ట్రైక్‌రేట్ పెరిగినా, మొత్తం పరుగులు 393కే పరిమితమయ్యాయి.తనను కెప్టెన్ గా నియామించడంపై రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. రాజస్థాన్ రాయల్స్ నా ఐపీఎల్ కుటుంబం.. మొదటి రోజు నుంచే ఈ ఫ్రాంచైజీ నన్ను ప్రోత్సహించింది.. ఇప్పుడు ఈ జట్టుకు నాయకత్వం వహించడం గౌరవంగా భావిస్తున్నాను అన్నారు. కోచింగ్ స్టాఫ్‌తో కలిసి జట్టును నడిపిస్తాను, అభిమానులను గర్వపడేలా చేస్తామని పేర్కొన్నారు. మరోవైపు, రియాన్ పరాగ్‌ను జట్టు ప్రధాన కోచ్ కుమార సంగక్కర ప్రశంసించారు. ఈ మేరకు పరాగ్ హై-ఇంపాక్ట్ ప్లేయర్, ఒత్తిడిలోనూ ప్రశాంతంగా ఆడగలడు.. ఆటపై అతనికి మంచి అవగాహన ఉంది.. డ్రెస్సింగ్ రూమ్‌లో అతనికి గౌరవం ఉంటుంది... కెప్టెన్‌గా అతను మరింత రాణిస్తాడని నమ్మకం ఉందని చెప్పారు. ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్ తో ప్లేయర్ ట్రేడ్‌లో భాగంగా రవీంద్ర జడేజా, సామ్ కరన్ లను రాజస్థాన్ రాయల్స్ తీసుకుంది. అదే సమయంలో శాంసన్ చెన్నైకి వెళ్లాడు.

# ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ వర్షార్పణం..? ఫిబ్రవరి 15న బంగాళాఖాతంలో అల్పపీడనం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఫిబ్రవరి 15న జరగాల్సిన ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్‌శ్రీకు వాన ముప్పు పొంచి ఉంది. ఈ విషయాన్ని స్వయంగా శ్రీలంక వాతావారణ శాఖ బులిటెన్ విడుదల చేసి మరీ వెల్లడించింది. శ్రీలంక వాతావరణ శాఖ విడుదల చేసిన ప్రత్యేక వాతావరణ బులెటిన్ ప్రకారం.. ఫిబ్రవరి 15 నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ అల్ప పీడనం ప్రభావంతో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది.శ్రీలంకలోని కొలంబో ప్రేమదాస స్టేడియంలో ఆదివారం (ఫిబ్రవరి 15) జరగాల్సిన ఇండియా, పాక్ మ్యా కోసం కోట్ల మంది అభిమానులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. కానీ.. ఈ మ్యాచ్‌శ్రీకు వరుణ గండం తప్పేలా లేదు. మ్యాచ్ రోజు కొలంబోలో నల్లగా కారు మేఘాలు కమ్ముకునే అవకాశం ఉందని.. వర్షం కురిసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో స్పష్టమైంది.




# వరల్డ్ కప్‌లో జింబాబ్వే సంచలన విజయంపై సచిన్ స్పందన

- టీ20 ప్రపంచకప్‌లో సంచలనం సృష్టించిన జింబాబ్వే
- ఆస్ట్రేలియాపై 23 పరుగుల తేడాతో ఘన విజయం
- జింబాబ్వే గెలుపును 'స్టేట్‌మెంట్ విన్' అంటూ కొనియాడిన సచిన్
- నాలుగు వికెట్లతో ఆసీస్‌ను కుప్పకూల్చిన బ్లెస్సింగ్ ముజరబానీ
- హాఫ్ సెంచరీతో పోరాడినా ఆస్ట్రేలియాను గెలిపించలేకపోయిన రెన్‌షా




**హైదరాబాద్ పెన్ పవర్:** టీ20 ప్రపంచకప్ 2026లో ఆస్ట్రేలియాపై జింబాబ్వే సంచలన విజయం సాధించడాన్ని భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ ప్రశంసలతో ముంచెత్తారు. ఇది జింబాబ్వే నుంచి వచ్చిన ఒక 'స్టేట్‌మెంట్ విన్' అని అభివర్ణించారు. "ఆస్ట్రేలియాను 23 పరుగుల తేడాతో ఓడించాలంటే నిజమైన పట్టుదల కావాలి. జింబాబ్వే బౌలర్ బ్లెస్సింగ్ తన పేరుకు తగ్గట్టే నాలుగు వికెట్లతో జట్టుకు వరంలా మారాడు. ఈ టోర్నమెంట్ ఎంతో ఉత్కంఠగా సాగుతోంది" అని సచిన్ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఆర్ ప్రేమదాస స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో పేసర్లు బ్లెస్సింగ్ ముజరబానీ (4 వికెట్లు), బ్రాడ్ ఎవాన్స్ (3 వికెట్లు) అద్భుతంగా రాణించడంతో ఆస్ట్రేలియాను జింబాబ్వే 19.3 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ చేసింది. ఫలితంగా 23 పరుగుల తేడాతో చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. అంతకుముందు, బ్రియాన్ బెన్నెట్ (64 నాటౌట్) అద్భుత హాఫ్ సెంచరీతో రాణించడంతో జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 169 పరుగుల గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఓపెనర్ మరుమాని (35), ర్యాన్ బర్ల్ (35) కూడా కీలక పరుగులు చేశారు. 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. మాట్ రెన్‌షా (65) ఒంటరి పోరాటం చేశాడు. గ్లెన్ మ్యాక్స్‌వెల్‌తో కలిసి 77 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, మిగతా బ్యాటర్లు విఫలం కావడంతో ఆస్ట్రేలియాకు ఓటమి తప్పలేదు. జింబాబ్వే ఫీల్డింగ్‌పై భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కూడా ప్రశంసలు కురిపించారు. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఆస్ట్రేలియాపై జింబాబ్వేకి ఇది రెండో విజయం కావడం విశేషం. గతంలో 2007లో జరిగిన తొలి వరల్డ్‌కప్‌లోనూ ఆసీస్‌పై జింబాబ్వే గెలిచింది.

# ప్రభాస్ ఇకపై వారికి దూరంగా ఉంటాడా?

రాశి ఖన్నా యొక్క అద్భుతమైన ను సిటీ స్వరూపం





ప్రభాస్ చేసిన బాహుబలి తరువాత పాన్ ఇండియా సినిమాల ప్రభావం పెరిగిపోయింది. ఇప్పుడు ఎవరిని రదిలించినా పాన్ ఇండియా అంటున్నారు. ఇందులో కొంత మంది సక్సెస్‌లు కూడా సాధిస్తున్నారు. బడ్జెట్ మూవీస్ చేస్తూ ఐదు భాషల్లోనూ భారీగా రిలీజ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే మన టాలీవుడ్ సీనియర్ స్టార్స్ ఇప్పుడు ట్రాక్ మార్చారు. యంగ్ డైరెక్టర్లతో సినిమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కొత్త తరహా కథలతో వస్తుండటం, జెన్‌జీ ఆడియన్స్‌ని ఆకట్టుకుంటుండటంతో యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్లకు అవకాశాలు ఇస్తున్నారు. ఈ విషయంలో ముందు వరుసలో నిలిచిన హీరో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్. యంగ్ అండ్ నాన్ ఫేమ్ డైరెక్టర్స్‌కి అవకాశాలిచ్చాడు. 2013 నుంచి నిన్నటి 2025 వరకు దాదాపు ఐదుగురు డైరెక్టర్లకు డైరెక్టర్స్‌గా ప్రూవ్ చేసుకునే ఛాన్స్ ఇచ్చాడు. అందులో ఒక్కరంటే ఒక్కరు మాత్రమే ప్రభాస్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బ్లాక్ బస్టర్ హిట్ ఇచ్చారు. కానీ మిగతా నలుగురు డైరెక్టర్స్ మాత్రం తీవ్రంగా నిరాశపరిచారు. రీసెంట్‌గా ప్రభాస్ యంగ్ డైరెక్టర్‌కి అవకాశం ఇవ్వాలని చేసిన హారర్ కామెడీ ప్రభాస్ కెరీర్‌లోనే భారీ డిజాస్టర్‌గా నిలిచి అభిమానుల్ని షాక్‌కు గురి చేసిన విషయం తెలిసిందే. నార్మల్ డైరెక్టర్స్‌కి ప్రూవ్ చేసుకునే అవకాశం ఇస్తున్నా కానీ వారు దాన్ని సద్వినియోగం చేసుకోకపోవడంతో ప్రభాస్ మైండ్ సెట్‌లో మార్పులు వచ్చినట్టుగా తెలుస్తోంది. తాజా పరిణామాలు, ఫలితం నేపథ్యంలో ప్రభాస్ ఈ విషయంలో మారినట్టుగా చెబుతున్నారు. సినిమా మేకింగ్ విషయంలో కావాల్సిన విధంగా సహకరించినా, అనుకున్నన్ని డేట్స్ కేటాయించినా వాటిని సక్రమంగా ఉపయోగించుకోవడంలో ఫెయిల్ అవుతుండటంతో ప్రభాస్ ఇప్పుడు విమర్శల్ని ఎదుర్కొంటున్నాడు. రీసెంట్‌గా విడుదలైన ప్రభాస్ హారర్ కామెడీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోగా కథ, కథనాలు ఆస్తవ్యస్తంగా ఉండటం, తన స్టార్‌డమ్ స్థాయికి తగ్గట్టుగా ఏమాత్రం లేకపోవడంతో ఇలాంటి డైరెక్టర్లకు అవకాశాలు ఎందుకు ఇస్తున్నాడని, తన గ్రాఫ్‌ని తానే తగ్గించుకుంటున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్నాడు. మూడు నాలుగేళ్ల క్రితం ఇద్దరు డైరెక్టర్లకు ఛాన్స్ ఇచ్చి ప్రభాస్ తీవ్ర విమర్శలు ఎదుర్కోవడం తెలిసిందే. మళ్లీ ఇప్పుడు కూడా అదే పరిస్థితిని ఎదుర్కొంటున్న నేపథ్యంలో సంచలన నిర్ణయం తీసున్నాడని ఇన్ సైడ్ టాక్. ఇకపై వీఎఫ్ ఎక్స్ వర్క్ మీద అనుభవం లేని డైరెక్టర్లతో పీరియాడిక్, ఫాంటసీ సినిమాలు చేయకూడదని ప్రభాస్ నిర్ణయించుకున్నాడట. అలా ఎక్స్‌పీరియన్స్, వాటిపై పట్టులేని వారితో కలసి పని చేస్తే ఔట్‌పుట్ చాలా పూర్‌గా ఉంటుందని ఇటీవల రెండు సినిమాలు నిరూపించడంతో ప్రభాస్ ఇకపై ఆ విషయాల్లో పూర్తి స్థాయిలో అనుభవం ఉన్న వారితోనే అలాంటి మూవీస్ చేయాలని నిర్ణయించుకున్నాడని ప్రచారం జరుగుతోంది.

కయదు లోహర్ రీగల్ చీర లుక్



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965